



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 351 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 24 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :351 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 24 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా?

- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలన్న బొత్స
- ఈ నెల 30న పవన్ కల్యాణ్ ఉక్కు పరిశ్రమపై మాట్లాడాలని డిమాండ్
- రాష్ట్రంలో అవినీతి, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం పై అధికార కూటమి ప్రభుత్వం తన వైఖరిని తక్షణమే వెల్లడించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్

వివరాలు 2లో..



# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

- ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం
- అక్టోబర్ 2 నాటికి మున్సిపాలిటీలలో చెత్త పూర్తి తొలగింపునకు హామీ
- గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, తొలగింపును గాలికొదిలేసిందని విమర్శ
- పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన
- సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం

వివరాలు 2లో..



## అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు
- 14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతమని వెల్లడి
- రాష్ట్ర సొంత రాబడుల వృద్ధి కేవలం 3.08 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

వివరాలు 2లో..



## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

వివరాలు 2లో..

## అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు... రంగంలోకి దిగిన సీబీఐ



- ఎస్బీఐకి రూ.2,000 కోట్లకు పైగా మోసం కేసు
- ముంబైలోని పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- ఇటీవలే అనిల్ అంబానీని విచారించిన ఈడీ
- ఆర్‌కామ్‌ను 'ఫ్రాడ్'గా ప్రకటించిన ఎస్బీఐ

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు మరింత పెరుగుతున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ఎదుర్కొన్న కొన్ని రోజులకే, ఇప్పుడు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) రంగంలోకి దిగింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్), దాని ప్రమోటర్‌కు సంబంధించిన కార్యాలయాలపై శనివారం

వివరాలు 2లో..

## సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

- మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌ను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు నకిలీ మెసేజ్
- అత్యవసరంగా రూ. 1.40 కోట్లు కావాలని సందేశం
- డబ్బు బదిలీ చేశాక మోసపోయినట్లు గుర్తించిన అకౌంటెంట్
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కంపెనీని లక్ష్యంగా చేసు కుని, ఏకంగా రూ. 1.40 కోట్లు కాజేసిన కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో నిందితులను అదుపులోకి

వివరాలు 2లో..



## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

**ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి ఎన్ని వందల కోట్లంటే..**



- ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి 931 కోట్లు
- సెకండ్ ప్లేస్ లో అరుణాచల్ సీఎం
- ఫేమా ఖండు ఆస్తి రూ.332 కోట్లు
- దేశంలో ఈ ఇద్దరు సీఎంలు బిలియనీర్లు
- బెంగాల్ సీఎం మమత లీస్ట్
- ఆమె ఆస్తి కేవలం రూ.15 లక్షలే
- తాజా జాబితా విడుదల చేసిన ఏడీఆర్

పెన్ పవర్ డెస్క్: దేశంలోని అత్యంత సంపన్నుడైన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిలిచారు. ఆయన ఆస్తి రూ. 931 కోట్లని ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది. అదే విధంగా చివరి స్థానంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. ఆమె వద్ద

వివరాలు 2లో..

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన

వివరాలు 2లో..

## భవిష్యత్తులో పెరోల్ కోసం ఎవరికీ సిఫారసు చేయను.. నాకు ఇదో గుణపాఠం

- రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ కు సిఫారసు లెటర్ ఇచ్చిన కోటంరెడ్డి
- తన లేఖను తిరస్కరించిన 14 రోజుల తర్వాత పెరోల్ ఇచ్చారని వెల్లడి
- గతంలో వైసీపీ నేతలు కూడా అదే వ్యక్తికి సిఫారసు లేఖలు ఇచ్చారన్న కోటంరెడ్డి

పెన్ పవర్ డెస్క్:రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహా రంలో వైసీపీ తనపై ఉద్దేశపూ ర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ వివాదం తనకు ఒక గుణపాఠం నేర్పిందని, భవిష్యత్తులో ఎవరికీ పెరోల్ కోసం సిఫారసు లేఖలు

వివరాలు 2లో..



## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం

- రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందంటూ షర్మిల ఆరోపణలు
- బ్లాక్ మార్కెట్‌లో యూరియా బస్తా రూ. 500కు విక్రయిస్తున్నారని వెల్లడి
- రాష్ట్రానికి వచ్చిన యూరియా ఏమైందని ప్రభుత్వానికి ప్రశ్న
- రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొం టున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని,

వివరాలు 2లో..




## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్
- బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న
- చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ



పెన్ పవర్ డెస్క్:బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిస లాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష

వివరాలు 2లో..

# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

- మొదటి పేజీ తరువాయి

కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. "ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. "అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు.

"ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష" అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

## ఫ్యాన్ స్పీడ్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై వైసీపీ పోరుకుసిద్ధమవుతుంది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సెంటిమెంట్ గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను దశలవారీగా ప్రయివేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందన్న కార్మిక సంఘాలకు వైసీపీ అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు, విశాఖ కార్పొరేటర్లతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించేందుకు సిద్ధమయ్యారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ ఉద్యమంలో కలసి రావాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు నిచ్చారు.

**బలహీనంగా ఉండటంతో...**

ఉత్తరాంధ్రలో వైసీపీ బలహీనంగా ఉంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వైసీపీని ప్రజలు ఆదరించలేదు. జిల్లాలకు జిల్లాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను తమ భుజానకెత్తుకునేందుకు ఫ్యాన్ పార్టీ సిద్ధమయింది. ఇప్పటికే నిన్న విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు వత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్రప్రభుత్వానికి పంపారు. దాదాపు 32 డిపార్ట్ మెంట్లలో ఉద్యోగులను తొలగిస్తున్నందున పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. దశలవారీగా ఈ పోరాటాన్ని ప్రారంభించాలని వైసీపీ నాయకత్వం కూడా నిర్ణయించింది.

**రాజకీయ పార్టీలతో కలిసి...**

వామపక్ష పార్టీలతో పాటు ఇతరగా కలసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఉత్తరాంధ్రలోనే కాకుండా ఏపీ వ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించాలన్న యోచనలో వైసీపీ ఉంది. ముందుగా స్థానిక నాయకత్వంతో కలసి పోరాటం చేయడంతో పాటు కార్మిక సంఘాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది. అలాగే వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు మద్దతుగా త్వరలోనే విశాఖకు వచ్చేందుకు కూడా పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద ఉత్తరాంధ్రలో తిరిగి నిలదొక్కుకునేందుకు వైసీపీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆయుధంగా మలుచుకుంటుంది. మరి ఈ ఉద్యమం వైసీపీకి ఎంత మేరకు లాభిస్తుందన్నది చూడాలి.

## అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- మొదటి పేజీ తరువాయి

ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం

- మొదటి పేజీ తరువాయి

అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం (%జుజ ౹ాష్%) కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## భవిష్యత్తులో పెరోల్ కోసం ఎవరికీ సిఫారసు చేయను.. నాకు ఇదో గుణపాఠం

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చే ప్రసక్తే లేదని ఆయన ప్రకటించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ అంశంపై పూర్తి వివరణ ఇచ్చారు. శ్రీకాంత్ తండ్రి, సోదరుడు తనను కలిసి అభ్యర్థించడంతో ఒక ప్రజాప్రతినిధిగా సిఫారసు లేఖ ఇచ్చానని కోటంరెడ్డి తెలిపారు. ఇలాంటి లేఖలు ఇవ్వడం సాధారణమేనని, తుది నిర్ణయం అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు. "నేను ఇచ్చిన లేఖను అధికారులు జులై 16వ తేదీనే తిరస్కరిస్తూ సమాచారం పంపారు. ఆ తర్వాత 14 రోజులకు, అంటే జులై 30న శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు చేశారు. నా లేఖను తిరస్కరించిన తర్వాత పెరోల్ ఎలా వచ్చిందో విచారణ జరిపించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. హోంమంత్రి ఈ విషయంపై విచారణ జరిపిస్తున్నామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గతంలో వైసీపీ హయాంలో ఇదే శ్రీకాంత్‌కు అప్పటి ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య సిఫారసు లేఖలు ఇచ్చారని, వాటి ఆధారంగానే అప్పుడు పెరోల్ మంజూరైందని కోటంరెడ్డి గుర్తుచేశారు. "సిఫారసు లేఖలు ఇవ్వడమే నేరంగా చిత్రీకరిస్తున్న వైసీపీ నేతలు, వారు అధికారంలో ఉన్నప్పుడు శ్రీకాంత్‌ను ఎలా బయటకు తెచ్చారో సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యేలు లేఖలు ఇవ్వడాన్ని నేను తప్పుపట్టను, కానీ ఇప్పుడు నాపై బురద చల్లడం సరికాదు" అని ఆయన అన్నారు. ప్రతి అంశమూ రాజకీయ జీవితంలో ఒక గుణపాఠమేనని, ఇకపై ఇలాంటి విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు.

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన

అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్'

మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

చేశారు. విశాఖలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి నేతలు విస్మరించారని తీవ్రంగా విమర్శించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని శాసనమండలిలో పవన్ కల్యాణ్, లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు 32 విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు అప్పగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించిన నేతలు ఇప్పుడు మౌనంగా ఉండటం సరికాదన్నారు. ఈ నెల 30న విశాఖలో జరగనున్న జనసేన సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకుండా, గిన్నిస్ బుక్ రికార్డులపై దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. స్టీల్ ప్లాంట్ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లే బాధ్యత చంద్రబాబు, పవన్‌లకు లేదా? అని నిలదీశారు. ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, అవసరమైతే ప్రధాని వద్దకు కూడా వెళతామని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ఎన్నికల విషయంలో వైసీపీ వైఖరిని వివరిస్తూ, సంఖ్యాబలం ఉన్నప్పుడు ఏకగ్రీవ ఎన్నికకు తాము ఎప్పుడూ మద్దతిచ్చామని తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని బొత్స సత్యనారాయణ

ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దోపిడీలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు పెరిగిపోయాయని విమర్శించారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను తొలగిస్తున్నారని, వారి సమస్యలపై ప్రభుత్వం మానవత్వంతో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30లోగా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించకపోతే, కలెక్టర్లను కలిసి పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

- మొదటి పేజీ తరువాయి

కేవలం రూ. 15 లక్షల ఆస్తి మాత్రమే ఉన్నట్టు నివేదిక తేల్చింది. డిసెంబర్ 2024 తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల తర్వాత రూపొందించిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా నివేదిక ఇచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎంలు దాఖలు చేసిన అఫిడవిట్‌లలో పేర్కొన్న డేటా ఆధారంగా ఈ జాబితా రూపొందించినట్టు స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కూడా రూ.931 కోట్లకు పైగా ఆస్తులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పెమా ఖండు (రూ.332 కోట్లు) తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరు మాత్రమే జాబితాలో బిలియనీర్లు. నివేదిక ప్రకారం, బెనర్జీ రూ.15 లక్షల ఆస్తులు ప్రకటించగా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షల ఆస్తులు కలిగి ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రూ.1 కోటి కన్నా కొంచెం ఎక్కువ ఆస్తులతో చివరి నుంచి మూడో స్థానంలో ఉన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్తి విలువ 30.10 కోట్లు అని ఏడీఆర్ నివేదిక పేర్కొంది.

**బెంగాల్ సీఎంకు ఇల్లు లేదు**

ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఎలాంటి ఇల్లు, భూమి లేదు. 2020-21లో మమతా బెనర్జీ దాఖలు చేసిన ఆదాయపు పన్నురిటర్న్ , రూ. 15.4 లక్షలు. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆమె ఆస్తుల విలువ 30.40 లక్షలు.

ఆమె అఫిడవిట్‌లో తన వద్ద "చేతిలో నగదు" రూ. 69,255 అని, తన బ్యాంకు బ్యాలెన్స్ 13.5 లక్షలు ఉందని చెప్పారు. ఎన్నికల ఖర్చు ఖాతాలో 1.50 లక్షలున్నట్టు పేర్కొన్నారు. 2019%-%20 సంవత్సరానికి గాను ఆమె పన్ను మినహాయింపు ద్వారా 1.8 లక్షలుగా చూపించారు. తన వద్ద 43,837 రూపాయల విలువైన 9 గ్రాముల బంగారం కూడా ఉందని వెల్లడించారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

- మొదటి పేజీ తరువాయి

తీసుకు న్నట్లు అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, మంత్రి నారాయణ అల్లుడు పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు సైబర్ నేరగాళ్లు ఓ సందేశం పంపారు. అత్యవసరంగా డబ్బు అవసరమని, వెంటనే తాను చెప్పిన బ్యాంకు ఖాతాకు రూ. 1.40 కోట్లు బదిలీ చేయాలని ఆ మెసేజ్‌లో సూచించారు. ఆ సందేశం నిజంగా పునీత్ నుంచే వచ్చిందని భావించిన అకౌంటెంట్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు చెప్పిన ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. అయితే, కొద్దిసేపటి తర్వాత తాను మోసపోయినట్లు గ్రహించిన అకౌంటెంట్, వెంటనే పోలీసులను ఆశ్రయించారు. అకౌంటెంట్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల జాడను కనిపెట్టారు. ఈ మోసానికి పాల్పడింది ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజీవ్, అరవింద్ అనే ఇద్దరు వ్యక్తులుగా గుర్తించి, వారిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు... రంగంలోకి దిగిన సీబీఐ

- మొదటి పేజీ తరువాయి

సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు సుమారు రూ. 2,000 కోట్లకు పైగా నష్టం కలిగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ రుణ మోసం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరిగాయి. ముంబైలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాల ప్రకారం, జూన్ 13నే ఆర్‌కామ్, అనిల్ అంబానీ ఖాతాలను ఎస్బీఐ 'ఫ్రాడ్'గా వర్గీకరించింది. తీసుకున్న రుణాలను దుర్వినియోగం చేశారని, నిధులను పలు గ్రూప్ కంపెనీలకు అక్రమంగా మళ్లించారని బ్యాంకు గుర్తించింది. తాము జారీ చేసిన షోకాజ్ నోటీసులకు ఆర్‌కామ్ ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని ఎస్బీఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, ఒక ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించిన 21 రోజుల్లోగా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, కొన్ని రోజుల క్రితమే అనిల్ అంబానీని ఈడీ అధికారులు దాదాపు తొమ్మిది గంటల పాటు విచారించారు. సుమారు రూ. 17,000 కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో ఈ విచారణ జరిగింది. ఈ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని, అన్ని ఆర్థిక నిర్ణయాలు కంపెనీ బోర్డు తీసుకుందని, తాను కేవలం సంతకాలు మాత్రమే చేశానని అంబానీ చెప్పినట్లు సమాచారం. ఈడీ దాడుల్లో కీలక పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు సీబీఐ కూడా దాడులు చేయడంతో అనిల్ అంబానీ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటోంది.

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు.

2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్ జట్టు కరోనా వ్యాప్తి పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# అపహాస్యం అవుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**సమస్యలు పరిష్కరించకుండానే తప్పుడు నివేదికలు–టౌన్ ప్లానింగ్ అధికారుల బరితెగింపు**



**అనకాపల్లి , పెన్ పవర్ ఆగస్టు 23:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక వేదిక. కానీ, ఈ వేదికను కొందరు అధికారులు డబ్బు దోపిడీ కేంద్రంగా మలుస్తున్నారు. ప్రజల వినతులను పరిష్కరించకుండా, తప్పుడు నివేదికలు ఇచ్చి సమస్యలను "క్యాష్" చేసుకుంటున్న వ్యవహారం అనకాపల్లిలో బయటపడింది.

ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ వేదికకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలతో వస్తుంటారు. వాటిని 15 రోజుల్లోగా పరిష్కరించి నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ, అనకాపల్లి జీవీఎంసీ జోన్–7 టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ఫిర్యాదులను తమ "ఆదాయ వనరులుగా" మార్చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫిర్యాదు – డబ్బు – తప్పుడు నివేదిక :**

గొల్ల వీధికి చెందిన గజ్జి సురేష్ అనే వ్యక్తి 15 రోజుల క్రితం ఫిర్యాదు చేశాడు. తన ఇంటి పక్కన ఒకరు అనుమతులు తీసుకుని (బిల్డింగ్ ప్లాన్ నం.1086/2886/బి/%%7/జి హెచ్ ఐ/2024) జిం2 ఇంటికి అదనంగా మరో ఫ్లోర్ కట్టారని, స్థలంలో సెట్‌బ్యాక్‌లు వదలలేదని, తన ఇంటి స్థలాన్నే ఇతరుడు షెడ్‌బ్యాక్‌గా చూపించాడని స్పష్టంగా పేర్కొన్నాడు.

ఈ ఫిర్యాదుపై టౌన్ ప్లానింగ్ సిబ్బంది హడావిడిగా విచారణకు వచ్చి, "ఏ తప్పులూ లేవు" అంటూ ఎండార్స్‌మెంట్ ఇచ్చి కేసు మూసేశారు. విరుద్ధ నిర్మాణాలపై ఏపీఎంసీ ఆక్ట్%–%1955 ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ, నోటీసు ఇవ్వడానికే కూడా వారు ముందుకు రాలేదు.

**కాసులు ఇస్తే తప్పే బాగు :**

బాధితుడు ఆ అధికారిని ప్రశ్నించగా – "అవసరం అయితే మరోసారి మీ ఫిర్యాదుని ఓపెన్ చేసుకో" అని ఎగతాళి చేశారట. "డబ్బులు ఇస్తే తిమ్మిని బొమ్మని చేయగలమని" అనకాపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు మరోసారి రుజువు చేశారు.

**ప్రజా వేదిక విలువ కోల్పోతుందా? :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక%ా% కానీ జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల ధనదాహం ముందు విలువ కోల్పోతుంది. వచ్చిన ఫిర్యాదుల్లో 5%–%10% కూడా సరిగా పరిష్కారం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలు గుర్తించినా నోటీసులు ఇవ్వకుండా, డబ్బులకు కక్కుర్తి పడి కేసులను బుట్టలో వేసేస్తున్నారు.

**బాధితుల డిమాండ్ :**

"ప్రజా వేదికను అపహాస్యం చేస్తున్న ఈ అధికారులను సస్పెండ్ చేయాలి. పై అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు నివేదికలు ఇస్తున్న వారిపై క్షేత్రస్థాయి విచారణ జరిపించి న్యాయం చేయాలి" అని బాధితులు కలెక్టర్‌ను కోరుతున్నారు.




# లేఅవుట్లపై చర్యల పేరుతో అక్రమ సంపాదనలో ఎదుగుతున్న జిల్లా అధికారి

**అనకాపల్లి ,పెన్ పవర్ ఆగస్టు 23 :**జిల్లాలో లేఅవుట్లపై చర్యల పేరుతో ఒక జిల్లా అధికారి క్రమంగా అక్రమాల బాట పట్టినట్లు వెలుగులోకి వచ్చింది. గ్రామాల్లో లేఅవుట్లకు సంబంధించి అనుమతులు, మంజూరులు కల్పించాలనే పేరుతో పంచాయతీ కార్యదర్శులను అడ్డుపెట్టుకుని, అక్రమ లేఅవుట్ల యజమానులను తన వద్దకే రప్పించే పద్ధతిని అవలంబిస్తున్నాడు.

తాను నిజాయితీపరుడని, అక్రమాలు సహించనని మొదట్లో చెప్పుకుంటూ చేరిన ఈ అధికారి, ఉద్యోగం కోల్పోయిన ఒక పంచాయతీ కార్యదర్శిని బ్రోకర్‌గా మార్చుకొని, లావాదేవీలలో తన ముద్ర వేసుకుంటున్నాడు. ఫలితంగా, కిందస్థాయి ఉద్యోగులపై ఒత్తిడి, వేధింపులు పెరిగి, సంబంధం లేని విషయాల్లో కూడా ఇబ్బందులు పెట్టడం నిత్యకృత్యమైపోయింది.

పగలు పర్యటనలు అంటూ తిరిగి, మధ్యాహ్నం కార్యాలయంలో కునుకుతీసుకోవడం, సాయంత్రం ఆరు గంటల తర్వాతే నిజమైన "ఆఫీస్" మొదలుపెట్టడం ఈ అధికారికి అలవాటు. డబ్బులు ఇచ్చే వారికి మాత్రమే వెంటనే ప్రవేశం ఉండగా, మిగతావారిని పడికాపులు కాయించడం సాధారణం. అంతేకాకుండా, అధికారిని కలవాలంటే సెల్‌ఫోన్, ఇయర్‌ఫోన్స్ కూడా లోనికి అనుమతి లేవు. అటెండర్లు తనిఖీ చేసిన తర్వాతే అధికారి దగ్గరికి వెళ్లే అవకాశం ఉంటోంది.

**ఆఫీసు సిబ్బంది వర్గాల సమాచారం ప్రకారం –**

"సార్ చిరాకు మీద ఉంటే పని జరగదు, నవ్వుతూ ఉంటేనే పని అవుతుంది" అన్నది రూల్‌గా మారిందట. రాత్రి 11 గంటల వరకు ఆఫీసులోనే కూర్చుంటూ 'నేను నిజాయితీ గల అధికారి' అని చెప్పుకుంటూ, తోటి సిబ్బందిని హింసిస్తున్న తీరు మీద విస్తృతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ అధికారిపై రహస్య విచారణ జరిపిస్తే అనేక అక్రమ భాగోతాలు బయటపడతాయన్నది ఉద్యోగుల వాదన. నిజాయితీ ముసుగులో అక్రమ సంపాదన సాగిస్తున్న ఈ అధికారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను పలువురు విజ్ఞప్తి చేశారు.

# వ్యక్తి గత పరిశుభ్రతతో వ్యాదులు నియంత్రణ




**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 23:** వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వర్షాకాలంలో వ్యాదులు నియంత్రించ వచ్చని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. వర్షాకాల పరిశుభ్రత అనే అంశంతో శనివారం స్థానిక ఎపి ఆర్ కళాశాల మైదానంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. విద్యార్ధులు సెలవులకు ఇళ్లకు వెల్లినపుడు తలిదండ్రులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమతెరల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చేతులను పరిశుభ్రంగా కడిగితే నలభై శాతం వ్యాదులకు దూరం కావచ్చున్నారు. వారం వారం గోళ్లను కత్తిరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.

**ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద**

ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి స్పష్టం చేసారు. ప్రతీ నెలా మూడవ శుక్రవారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నారని అన్నారు. ప్రజల భాగ స్వామ్యతోనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. చేతులు పరిశుభ్రతపై అందరికి అవగాహన ఉండాలన్నారు. కోవిడ్ సమయం చేతులను నిత్యం సానిటైజేషన్ చేసేవాళ్లమని గుర్తు చేసారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి వ్యాయామం, యోగా, వాకింగ్ కార్యక్రమాలు చేయాలని సూచించారు. మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. సాయి శ్రీ వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం కుమ్మరి పుట్టు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. కుమ్మరిపుట్టు గ్రామంలో ఉన్న సమస్యలను ఆరా తీసారు. గ్రామ పంచాయతీ నిధులతో బోరు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ బివివి నాగేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, అదనపు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా. టి.ప్రతాప్, జిల్లా మలేరియా అధికారి తులసి, డి ఇ ఓ పి. బ్రహ్మాజీరావు, ఎంపిడి ఓ జె. తేజ రతన్, తాహశీల్దార్ డి. అరుణ్ చంద్ర చింతల వీధి సర్పంచ్ సీతమ్మ, లగిశపల్లి సర్పంచ్ పార్వతమ్మ, ఎంపిటిసి గిడ్డి విజయ లక్ష్మి, మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి కార్యక్రమం



**ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 23 :** స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పురస్కరించుకుని శనివారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో, తుపాకీకి ఎదురు నిలిచి, చొక్కా విప్పి గుండె చూపుతూ కాల్చండని సాహసోపేతంగా నిలిచిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులని, తన ధైర్యసాహసాలకు ప్రతీకగా "ఆంధ్రకేసరి" బిరుదు పొందారని గుర్తుచేశారు. అలాగే ఆయన నిజాయితీ, నైతిక విలువలు, సత్యనిష్ఠతో కూడిన జీవనశైలి నేటి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. రాష్ట్ర, దేశ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, రామకృష్ణ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, మల్లేశ్వరరావు, శిరీష తదితరులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# యూనియన్ ప్రాజెక్టు నూతన అధ్యక్ష కార్యదర్శులుగా వి గంగాభవాని, ఎస్ ఈశ్వరి.



సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23.** ముంచంగిపుట్టు మండల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల యూనియన్ (సిఐటియు అనుబంధ) ప్రాజెక్ట్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్లు సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొర్ర త్రినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి యూనియన్ ( సిఐటియు అనుబంధ) అధ్యక్షురాలుగా వి గంగాభవాని, కార్యదర్శిగా ఎస్ ఈశ్వరి, కోశాధికారిగా ఏ అమ్మాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నూతన ఉత్తేజంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంగన్వాడి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బి సత్యవతి, కె మౌలమ్మ, ఉపాధ్యక్ష సహాయ కార్యదర్శులుగా ఆర్ భవాని, చంద్రకళ, వి దేవి, కె మంగ్లీ, కమిటీ సభ్యులుగా ముత్యాలమ్మ, చిలకమ్మ, పార్వతి, రాధిక, ఈశ్వరి, కుమారి, మితులతో పాటుగా 10 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, హెల్ఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు ఆంధ్ర కేసరి

- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్





**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 23:** ఆదర్శప్రాయులు ఆంధ్ర కేసరి అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.
కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర మద్రాస్ మొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను గుర్తు చేసారు. పేదరికంలో పుట్టిన టంగుటూరి ఉన్నత చదువులు చదవడమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటీష్ వారిని ధైర్యంగా ఎదుర్కొని ఆంధ్రకేసరిగా పేరు పొందారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన పేరును ఒక జిల్లాకు పెట్టిందన్నారు. 1940-50వ దశకంలో ఆంధ్రా రాజకీయాల్లో ఆయన కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. తెల్లదొరలను గడగడలాడించిన ధీరునిగా ఖ్యాతిగాంచిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర ఉద్యమంలో, స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొని రాజకీయ శక్తిగా ఎదిగి 35 ఏళ్లకే రాజమండ్రి మున్సిపాల్టీకు ఛైర్మన్ గా పనిచేశారన్నారు.
ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ యువతీ యువకులకు మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 23 :** జిల్లాలో గల ఎస్సి యువతీ యువకులకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్లో శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు
ఎం.సత్యపద్మ శనివారం తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఇరవై సంవత్సరాల వయస్సు పైబడిన ఐదు గురు పురుషులు, ఐదుగురు స్త్రీలకు నలభై రోజుల పాటు శిక్షణ ఉంటుందని వివరించారు. ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. అర్హులైనవారు షెడ్యూల్డ్ కులాల సేవా సహ కార సంస్థ, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నంలో గల కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ నెల 27వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని, ఇతర సమాచారం కొరకు ఈ నెంబర్ లకు సంప్రదించగలరు 9849905960/ 8317559817 ఆమె సూచించారు.

# ఆదివాసులకు ఒక న్యాయం..! గిరిజనేతరులకు మరో న్యాయమా..!!



**పాడేరు,పెన్ పవర్,ఆగష్టు 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి కార్యాలయంలో గిరిజనులకు ఒక న్యాయం గిరిజనేతరులకు మరో న్యాయమా...? అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఒక (టి ఏ) మరియు ముగ్గురు (సి ఓ) లు ఈ నలుగురు ఆదివాసి ఉద్యోగులను ఎటువంటి ఏ కారణాలు లేకుండా డ్వామా పిడి టి ఓ సి (టెంపరరీ,అవుట్ ఆఫ్, కాంట్రాక్ట్ ఆర్డర్ ఇష్యూ)ను ఆ నలుగురిని నిలుపుదల చేశారు. వీరికి మూడు నెలల తర్వాత రీ జ్వానింగ్ చేసుకుంటామని డ్వామా పిడి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.
ఇదిలా ఉండగా పాడేరు ఎంజిఎన్ఆర్జిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఏపీవో విధులకు గైరజార్ అవడంతో, అల్లూరి జిల్లా డ్వామా పీడీ గారు ఆగస్టు 15వ తేదీన (టి ఓ సి )లో పెట్టి వారం రోజులు గడవకముందే ఏపీవో గతంలో పనిచేసిన ఆఫీస్ నందు రీ పోస్టింగ్ ఇవ్వటం జరిగింది.
ఆదివాసి ఉద్యోగులు గత నెల రోజులుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్న కనీసం రీ పోస్టింగ్ ఇవ్వకుండా తిప్పించుకుంటున్న జిల్లా స్థాయి అధికారులు. గిరిజ నేతర ఉద్యోగు ని వారం రోజులు కాకుండా అదే మండలంలో రి పోస్టింగ్ ఎలా ఇచ్చారో, ఆదివాసులకు ఒక న్యాయం..! గిరిజనేతరులకు మరో న్యాయమా...!! దీనికి జిల్లాస్థాయి అధికారులు సమాధానం చెప్పాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ

- దోమల నివారణకు చర్యలు, ప్లాస్టిక్ కవర్లను నిషేధం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్య నారాయణమూర్తి.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు23.** భారీ వర్షాల మూలన ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన, దోమల నివారణకు చర్యలు, ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పాడేరు డివిజన్ డిఎల్ పిఓ పి కుమార్ పర్యవేక్షణలో భారీ వర్షం మూలన ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించమన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, తడి పొడి చెత్తను వేరు చేయుట, దోమల నివారణకు చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన, మొక్కలు పెంచుటకు అవగాహన, అంటువ్యాధుల గూర్చి అవగాహన, ప్లాస్టిక్ కవర్ల నిషేధం వంటి వివిధ అంశాలపై ప్రజలకు కళాజాత బృందం ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి గిరిడ మురళీకృష్ణ, మండల పరిషత్ సిబ్బంది, కళాకారుల బృందం, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రపాలెం లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర...!



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం రాజేంద్రపాలెంలో నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో జీడివి ప్రసాదరావు సర్పంచ్ పీట సింహాచలం ఆధ్వర్యంలో పురవీధుల్లో తిరుగుతూ దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల, వీఆర్పీ ప్రసాద్, చిన్న, మహిళా పోలీస్ భవాని, అంగన్వాడి కార్యకర్తలు వెంకట రమణమ్మ, జిపి రమ్య లత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారిస్ చేస్తున్న సేవలు అభినందనీయం...

జె సి %డ% రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్..




**పాడేరు,పెన్ పవర్,ఆగష్టు 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా లో బ్రహ్మకుమారిస్ ( ఓం శాంతి) బి కే విజయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో బ్రహ్మకుమారిస్ (ఓంశాంతి ) నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్రహ్మకుమారిస్ చేస్తున్న సేవలను కొనియాడారు. రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహిస్తున్నారని ఈ రక్తపు నిలువలు అనేకమంది రోగులకు ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేసేందుకు విరివిగా ఔత్సాహికులు ముందుకు రావాలని కోరారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర కళాకారుల సాంస్కృతిక శాఖ చైర్మన్ వంపూరు గంగులయ్యతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టిడిపి పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి శిబిరాన్ని సందర్శించి బ్రహ్మకుమారిస్ చేస్తున్న సేవలు సామాజిక కార్యకలాపాలను గుర్తు చేశారు. రక్తదాన శిబిరానికి 25 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర,రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్ కోశాధికారి పి సూర్యరావు కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం,రవి, ప్రసాద్ నాయుడు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు

అధికారులు, సిబ్బంది చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించిన డీఆర్వో భవానీ శంకర్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 23 :**
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్లో శనివారం ఉదయం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిం చారు. డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్ సారథ్యం లో అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ఆగస్టు నెల థీమ్ వర్షాకాలం పరిశు భ్రత కు కలెక్టరేట్ ప్రాంగణంలోని పిచ్చి మొక్క లను తొలగించటంతో పాటు, దోమలు వ్యాప్తి చెందకుండా, అపరిశుభ్ర వాతావరణం లేకుండా మందులను పిచికారీ చేశారు. నీటి నిల్వ ఉండే ప్రాంతాలను, మురుగు నీటి కాలువలను శుభ్రం చేశారు. అనంతరం డీఆర్వో భవానీ శంకర్, ఇతర సెక్షన్ల అధికారులు, సిబ్బంది అంతా ఒక చోట చేరి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ సమయం కేటాయిస్తామని, వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనలో తమ వంతు కృషి చేస్తామని ప్రమాణం చేశారు.

# బాబు ఇచ్చిన హామీలు పెద్ద మోసం... !




- అధికారం కోసం వంద అబద్ధాలు...!
- ఇచ్చిన హామీలు అట్టర్ ఫ్లాప్
- రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్లు తొలగింపుపై చంద్రబాబు పగ

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యిందని వైసిపి పార్టీ పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం జడ్పీ గెస్ట్ హౌస్ లో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ " సమావేశంలో శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు.

శనివారం మండలంలో ఈ సందర్భంగా"బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలకు పెద్ద మోసం చేశారనీ అన్నారు, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు, కులాలకు, అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తే ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులు కూడా పథకాలు తొలగించే పరిస్థితి ఈ రాష్ట్రంలో చూస్తున్నాం అని అన్నారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వికలాంగులు,వృద్ధాప్య పెన్షన్ అర్హులైన లబ్ధిదారులు ఎంతో మంది పెన్షన్లు గడప వద్దకే తీసుకుని ఆనందంగా ఉంటే.. ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మాత్రం దివ్యాంగులు పై పగ పట్టి రాష్ట్రంలో అర్హులైన వారికి కూడ పెన్షన్లు తొలగించి రోడ్డు పాలు చేశాడు దివ్యాంగుల ఉసురు తగులుతుందని అన్నారు, రోడ్లు మీద ఈరోజు చూస్తుంటే లక్షలు మంది దివ్యాంగులు రోడ్డు మీద వారు ఆవేదన చూస్తుంటే కనీసం చంద్రబాబు నాయుడు కి మానవత్వం కూడ లేదని ఆవేదన చెందారు,

ప్రభుత్వంపై ప్రశ్నించిన వారికి వైఎస్సార్ సీపీ నాయకులకు సోషల్ మీడియా కార్యకర్తలకు తప్పుడు కేసులు పెడుతున్నారు,ఇలాంటి రాక్షస పాలన ఈ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్నారు కావున గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏం మేలు చేశారు.. ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రజలకు ఏం మోసం చేసారు అన్నది గ్రామ పంచాయతీ స్థాయిలో మండల నాయకులు సమన్వయం చేసుకుని చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు తెలియజేయాలని నాయకులకు శాసన సభ్యులు దిశ నిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, చింతపల్లి మండల జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచుల పోరం అధ్యక్షులు రేగటి ముసిలి నాయుడు, గూడెం కొత్త వీధి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పొడుగు అచ్యుత్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు వనగల వెంకటేష్, ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి పొట్టిక పోతురాజు, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి సుమర్ల సూరిబాబు, ఐటీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు నీలపు సూరిబాబు,సీనియర్ నాయకులు గోకిరి చిన్నారావు, మండల ఉపాధ్యక్షులు నరసి క్రిష్ణ, చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూసారి కృష్ణారావు,ఎంపీటీసీలు:- సడ్డ మల్లీశ్వరి, సాగిన మల్లికార్జున రావు, సర్పంచులు:- పొట్టిక భవానీ, రావుల వెంకటలక్ష్మి, కిముడు సత్యనారాయణ, బాలకృష్ణ, కురిజి పెంటమ్మ, సీనియర్ నాయకులు వంతాల నారాయణ, నాయకులు మాదల చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్టడీ మెటీరియల్ పంపిణీ

### గూడెం అద్దరవీధిలో విద్యార్థికి సాయం చేసిన దుమంతి సత్యనారాయణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి చెందిన గూడెం అద్దరవీధి గ్రామానికి చెందిన సాగిన వీరన్నపడాల్, బి.ఎస్ సి,బి.ఈడి పూర్తి చేసి ప్రస్తుతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా, అతనికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను గూడెం కొత్త వీధి మండల డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ అందించారు. అభ్యాసంలో ఉన్న యువతకు సహాయం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు దుమంతి సత్యనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు అధిక స్థాయిలో విజయాలు సాధించాలన్న ఆశయంతో ఈ ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాగిన వీరన్నపడాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. సత్యనారాయణ యొక్క సహాయం నా పై విశ్వాసాన్ని పెంచింది," అని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ విధంగా విద్యార్థులకు సహాయంగా నిలిచిన దుమంతి సత్యనారాయణకి గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## అంగనవాడి కేంద్రాల్లో "ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే"



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23:** శనివారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాజేంద్రపాలెం సెక్టార్ పరిధి రాజేంద్రపాలెం, సింగవరం అంగన్వాడీ కేంద్రాల్లోనూ, అలాగే కొయ్యూరు సెక్టార్ పరిధి లోని సురేంద్ర పాలెం, కొయ్యూరు అంగన్వాడీ కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు జిపి రమ్య లత, దుమంతి వెంకటరమణమ్మ, పీట వెంకటరమణమ్మ, రత్నం స్థానిక పిల్లల ఎర్లీ ఎడ్యుకేషన్ కు సంబంధించి నేర్పిన పాఠాల వివరాలను తల్లులకు వివరించారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అంగన్వాడి కార్యకర్తలు వివరించారు.

## పిరమిడ్ ధ్యాన కేంద్రంఆద్వర్యం లో 15వ ధ్యాన వసంతోత్సవం





**గాజువాక : పెన్ పవర్ ,ఆగస్టు 23** భగవాన్ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం 15వ ధ్యాన వసంతోత్సవం పెదగంట్యాడ జి.వి.యం.సి. కళ్యాణ మండపంలో ధ్యాన కేంద్రం నిర్వాహకులు మీసాల శివగణేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి, పల్లా కార్తీక్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పల్లా కార్తీక్ , గాజువాక ప్రాంతంలో గల వివిధ ధ్యాన కేంద్రాలు నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పత్రీజీ అశయమే తన ఆశయంగా భావిస్తూ ధ్యాన జగత్, శాఖాహార జగత్, పిరమిడ్ జగత్ నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేస్తూ ఈ 15 సంవత్సరాల ఎంతో సమయ స్పూర్తితో, ధ్యానం, శాఖాహార ర్యాలీలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. విశాఖపట్నంలో ఎవరు చేయని విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు వనిత, యోగా శిక్షణ గూరుజి అప్పలరాజు, నీలకంఠం, దేవిక, ధనలక్ష్మి, గణేష్, పోలిరాజు, భాగ్య గౌరి, కనకారావు, వాణి, భారతి, రామారావు, చిన అప్పారావు ఇంకా అనేక మంది ధ్యానులు పాల్గొన్నారు.

## సీనియర్ నేతలు గైహాజర్...

- ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు భంగపాటు
- ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కు సీనియర్ వైసీపీ నేతలు షాక్.. కార్యక్రమానికి గైర్హాజర్

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు23:** పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు మండల వైసీపీ సీనియర్ నేతలు ఊహించని షాక్ ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ ' కార్యక్రమానికి మండలంలో సీనియర్ నేతలెవరూ హాజరు కాలేదు. దీనితో విస్మయానికి గురైన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు చేసేది లేక హాజరైన కొద్దిపాటి నేతలు బిడిజన అప్పారావు, నర్సి కృష్ణ, పొట్టిక పోతురాజు, కొండ గోకిరి, డౌనూరు, మూలపేట, శరభన్నపాలెం, పెదమాకవరం సర్పంచులు అలాగే అచ్యుత్, తదితర స్థానిక నేతలు తోపాటు చింతపల్లి గూడెం కొత్త వీధి చెందిన కొద్దిమంది నాయకులతో కార్యక్రమాన్ని ముగించారు. ఇదిలా ఉండగా విశ్వేశ్వర రాజు ఎమ్మెల్యేగా గెలవకముందు వందల మంది కార్యకర్తలతో ప్రచారానికి హాజరైన మండల సీనియర్ నేతలైన ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, సీనియర్ నేతలు జల్లి బాబులు, గాడి సత్యనారాయణ, కొప్పు రాజులమ్మ, బండి సుధాకర్, గాడి నాగమణి, అప్పన గజ్జయ్య దొర, గాడి అచ్చిరాజు,ధోని బాబ్జి అలాగే పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమానికి గైరాజరవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మండలంలో పలు పార్టీ పదవులు కేటాయించడంలో ఎమ్మెల్యే ఏకపక్షధోరణి అవలంబించారని ఈ సీనియర్ నేతలు కినుక వహించారా? లేక ఎమ్మెల్యే వలన వీరికి ప్రత్యేకంగా ఏదైనా అవమానం జరిగి ఉంటుందా? అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. మండలంలో సుమారు 26 మంది వైసీపీ సర్పంచులు, 14 మందికి 13 మంది ఎంపీటీసీలు ఉండగా కేవలం ఐదుగురు సర్పంచులు, ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే కార్యక్రమానికి హాజరవడం వెనక అసంతృప్తి ఏమై ఉంటుందని పార్టీలో కార్యకర్తలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. రేపో మాపో స్థానిక, పంచాయితీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతలు అసంతృప్తిలో ఉండడం పార్టీకి తీరని నష్టం చేకూర్చుతుందని పార్టీలోని వారే అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల వైసీపీలోని సీనియర్ నేతలంతా పార్టీ కార్యక్రమానికి గైరాజరవడం ఎవరికి మింగుడు పడడం లేదు.




## డుంబ్రిగుడలో ఏకీగ్రవంగా పీసా ఎన్నికలు.

- ఉపాధ్యక్ష, కార్యదర్శిగా శంకరరావు, సింహాద్రి.



**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 23:** మండల కేంద్రం డుంబ్రిగుడలో పిసా కమిటీ ఎన్నికల అధికారిని సునీత ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా పీసా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిసా కమిటీ ఉపాధ్యక్షుడిగా తుడుము. శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా మండ్యగురు. సింహాద్రిని గ్రామస్తులు ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిని ఉపాధ్యక్ష, కార్యదర్శికి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు మా శక్తికి మించి కృషి చేస్తామని చెప్పారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ ఎన్నికల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, వైసీపీ మండల నాయకులు విజయదశమి,అల్లూరి యూత్ సభ్యులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొండిగుమ్మ తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- 38 లక్షల నిధులతో 6 వందల మీటర్ల రోడ్డు నిర్మాణం.
- టిడిపి మండల అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 23.** మండలంలో గల బాబుశాల పంచాయతీలో పిఆర్ రోడ్డు నుండి మొండిగుమ్మ వరకు 6 వందల మీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మండల టిడిపి అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంతో కాలం నుండి రోడ్డు లేక పంచాయతీ ప్రజలు ఇబ్బంది పడుతున్నరని, ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతుందని, డోలిమోతలు లేని గిరిజన గ్రామాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించేందుకు అడుగులు వేస్తుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సామల బాబూజీ, వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, మండల టీడిపి ఉప కోశాధికారి కిరసాని పద్మనాభం, మాజీ ఎంపిపి కొండలరావు, తెలుగు యువత అధ్యక్షులు చిన్ని, వార్డ్ మెంబర్ విజయ్ కుమార్, గ్రామ పెద్దలు ప్రసాద్, అప్పారావుతో పాటు, నవీన్ కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత.

- ఎంపీడీవో ప్రేమ్ సాగర్.






**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 23:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రజల సామాజిక బాధ్యత అని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి అరకు పాడేరు ప్రధాన రహదారి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ త్రివేణి,మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు వంట వార్పు 3 వ రోజు కొనసాగింపు



**పద్మనాభం. పెన్ పవర్, ఆగస్టు 23** :పద్మనాభం. మండలంలోని కృష్ణాపురం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 88. 93 నెంబర్లలో ఉన్న డి ఫారం భూమి 66 ఎకరాలు భూమిని

రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పేరుతో రైతుల నుండి తీసుకోవడానికి ఏర్పాట్లు స్థానిక రెవె న్యూ అధికారులు చేస్తున్నారు. రైతుల నిర్వ హించిన వంట కార్యక్రమానికి శుక్రవారం ఆర్ఎ స్ఎన్ మూర్తి అప్పలనాయుడు. సూర్యనారా యణ పాల్గొని మాట్లాడారు. రైతుల సమస్య లపై అండగా నిలబడి రైతులకు భూ సమస్య పరిష్కారం అయ్యావు అంతవరకు సవరాలు కొనసాగిస్తామన్నారు అవసరమైతే తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని అన్నారు. రైతులు తెలుసుకొని బుధవారం నుండి వారు భూములు సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో వంటా ఓర్పు కార్యక్రమాన్ని ఈ ఏర్పాటు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారికి వ్రాతపూర్వకంగా రైతులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎటువంటి గ్రామసభ లేకుండా రైతులు అనుమతి తీసుకో కుండా రెవెన్యూ అధికారులు బలవంతంగా భూసేకరణ పేరుతో యంత్రాలు పెట్టి సాగు చేయడంపై రైతులు మండిపడ్డారు దేనితో భీమిలి సిపిఎం కార్యదర్శి ఆర్ఎస్ అండ్ మూర్తి 78వ కార్పొరేటర్ గంగా రావు స్పందించి రైతు లకు మద్దతుగా నిలబడి జిల్లా అధికారులతో మాట్లాడారు రైతుల స్థలంలో వంట ఓర్పు కార్యక్రమాన్ని మూడు రోజులుగా కొనసాగించా రు సమస్య పరిష్కారం శిబిరాన్ని తీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు అప్పలరాజు నారా యణరావు అప్పలనాయుడు రాంబాబు ఎం.వలసయ్య ఎం పైడ్ అన. వై కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాలబైరవుడికి పొలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం. క్షీరాభిషేకం





**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 23** జీవీఎంసీ 64వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి పొలాల అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకం ప్రత్యేక హోమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రతి శనివారం అన్నప్రసాదం ఆలయ కమిటీ వారిఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు . ముఖ్య అతిథులు మాట్లాడుతూ పొలాల అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హోమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అశోక్ నగర్ వాస్తవ్యులు గంగరాజు హనుమాన్ చాలీసా సుందరాకాండ భక్తులకు ప్రవచనాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో డి. నాగరాజు,ఉషారాణి, అరుణ, కాంతమ్మ, పైడితల్లి, స్వాతి, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మలు, జి.కుమారి,కె.భవాని, రూపా దేవి, జి. పద్మ, సత్యవతి, ఆడారి లక్ష్మి ఈ కార్యక్రమంలో మరియు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

### భద్రగిరి సిహెచ్సీను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్.



**గుమ్మలక్ష్మీపురంలో ఆగస్టు 23.పెన్ పవర్.** మండలంలో గల భద్రగిరి,సి హెచ్ సి ఎస్.ను జిల్లా ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి నాగభూషణరావు శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి.రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్త ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వైద్యులు రవి,షణ్ముఖి,హెచ్ ఎన్,మంగమ్మ,యుడిసి త్రినాథ, ఎస్,ఎస్ వెంకట రావు,ఉన్నారు.

# ప్రవేటు స్థలం కోసం ఇరు పార్టీ లు దాడులు ,ప్రతి దాడులు

- పోలీస్ స్టేషన్ కి చేరిన పంచాయితీ

**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 23** పారిశ్రామిక ప్రాంతం విశాఖ జిల్లా గాజువాక కాపు తుంగ్లం గ్రామంలో గల సర్వే నంబర్ 81/3 విస్తీరణలో గల 40 సెంట్లు భూమి రెండు వర్గాల మధ్య విభేదాన్ని రాజేసింది.. ఇరువర్గాలు ఒకరి పై ఒకరు గాజువాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు. కాపు తుంగ్లం గ్రామానికి చెందిన కరణం దేవుడమ్మ మాట్లాడుతూ మా స్వాధీనంలో ఉన్న 40సెంట్లు భూమిని పుల్లారెడ్డి, రమాదేవి యుగేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సహాయంతో 150 మంది రౌడీలు మారనాయుధాలతో కత్తులు,గొడ్డళ్ళు, పట్టుకొని అర్ధరాత్రి సమయంలో మా స్థలంలోకి దౌర్జన్యంగా వచ్చి సీసీ కెమెరాలు, కంటైనర్లు, మొక్కలను ధ్వంసం చేశారని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో దాడి చేసిన సీసీ ఫుటేజ్ ను గాజువాక పోలీసులకి చూపించమని తెలిపారు. గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఉపయోగం లేదని, ప్రేక్షక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్థానిక నాయకులు నగర కమిషనర్ కలుగజేసుకొని మా పై



దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి మా భూమిని మాకు చట్టపరంగా ఇప్పించాలని కోరారు. మరోపక్క రమాదేవి వర్గీయులు మాట్లాడుతూ న్యాయస్థానానికి లోబడి చట్టపరంగా మా భూములో మేము పనులు చేసుకుంటున్నామని తెలిపారు.

## కాఫీ, మిరియాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం లభిస్తుంది

**జాతీయ రహదారి విస్తరణలో రైతుల ఆందోళనకు స్పందించిన అధికారులు**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 23:**జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో కాఫీ తోటలు, మిరియాల సాగు నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందజేస్తామని జీకే వీధి తహసిల్దార్ హెచ్. అన్నాజీ రావు హామీ ఇచ్చారు. పెదవలస పంచాయతీ కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి ఆయన రైతులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, వంతెనల నిర్మాణం, రహదారి విస్తరణ పనుల సమయంలో తమ పంటలు తొలగించబడ్డాయని, కానీ నష్టపరిహారం ఇంకా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ అన్నాజీ రావు, "నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. అయితే రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో నష్టపోయిన పంటలకు పరిహారం వర్తించదు" అని స్పష్టం చేశారు.పెదవలస, చాపరాతిపాలెం, రంపులు గ్రామాల్లో పలు హెక్టార్లలో కాఫీ, మిరియాలు పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఇప్పటికే సబ్ కలెక్టర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తహసిల్దార్ తెలిపారు.సమావేశంలో సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పంచాయతీలో వివిధ పార్టీల నాయకులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 23** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని 87వ వార్డులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విష జ్వరాలు వ్యాపించే దోమలు మంచినీటిలోనే పుడతాయని నీటి నిలువలు వండుకుండా మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని,ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు,ఆనంద్ కుమార్,వెంకటర్రావు కడుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముళ్ళు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, శానిటరీ సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో: సీలేరు జెన్కోలో ఈగల్ టీం అవగాహన కార్యక్రమం







**విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకూడదు**

**ఇన్స్పెక్టర్ సూర్య మోహనరావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 23:**తూర్పుగోదావరి జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో శనివారం "డ్రగ్స్ వద్దు బ్రో" అనే స్లోగన్తో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం సీలేరు జెన్కో కళ్యాణ మండపంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, స్థానిక అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈగల్ టీం ఇన్స్పెక్టర్ పీవీ సూర్య మోహనరావు మాట్లాడుతూ, "దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం. అయితే కొంతమంది యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారిన పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు" అని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరు పని చేస్తున్న ప్రాంతాల్లో గంజాయి విస్తరణ గురించి తెలుసుకుని, సమాజానికి కలిగే నష్టాన్ని అర్థం చేసుకోవాలి. గంజాయి, డ్రగ్స్ సంబంధిత సమాచారం టోల్ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయడం మీ సామాజిక బాధ్యత" అని అన్నారు.ఈ సందర్భంగా ఎన్డీపీఎస్ చట్టాల ప్రాముఖ్యతను వివరించిన సూర్య మోహనరావు, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే ఏవిధంగా వ్యక్తిగత జీవితం దెబ్బతింటుందో స్పష్టంగా వివరించారు.కార్యక్రమంలో సీఐ నారాయణరావు, ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ రాజేంద్రప్రసాద్, సీలేరు రేంజ్ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 23** :ఎరువులు అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని , ఎవరైన అధిక ధరలకు విక్రయిం చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలియ జేసారు. శనివారం ఉదయం కలెక్టర్ మునగ పాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను వ్యవసాయ తీరు, ఎరువుల వినియోగం లభ్యత మరియు ధరలు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి వరి నాటులు నాటారు. ముఖ్యమైన కాంప్లెక్స్ ఎరువులు %ణాూా% గ్రోమోర్ 19 : 19 : 19 అలాగే 17 :17 : 17 మరియు ఎకరాకు ఒక బస్తా (5 కేజీల బ్యాగు) వాడాలని సూచించారు. దమ్ములో యూరియా వేయకూడదని, ఒకవేళ యూరియా వేసినట్లయితే యూరియా తో పాటు సూపర్ పాస్ఫేట్ మరియు పొటాష్ వేయాలని సూచించారు. రైతులకు కావలసిన యూరియాని దగ్గరలో గల మునగపాక మండలంలో 17 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామన్నారు.రైతులను ఇతర సమస్యలు కూడా అడిగి తెలుసుకు న్నారు. కలెక్టర్ వారికి లిఫ్ట్ ఇరిగేషన్ మరియు నీరు పారే తూములు పునరుద్ద రించాలని రైతులు కోరారు.



# సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌కు డంపింగ్ యార్డు స్థల పరిశీలన

● ఏపీ జెన్‌కో, అటవీశాఖ సంయుక్త బృందం పరిశీలనలో పాల్గొన్న అధికారులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 23:**సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు కోసం అవసరమయ్యే డంపింగ్ యార్డు స్థల ఎంపికకు సంబంధించి ఏపీ జెన్‌కో మరియు అటవీశాఖ సంయుక్త బృందం శనివారం పరిశీలన చేపట్టింది. ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ (సివిల్) రవీంద్ర రెడ్డి నేతృత్వంలో జెన్‌కో అధికారులు, రేంజ్ అధికారి వెంకటరావు ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.వాస్తవానికి, సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా దుప్పిలవాడ పంచాయతీ పరిధిలోని జొన్నమామిడి వద్ద అటవీశాఖ భూమిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలన్న ప్రణాళికపై అటవీ అనుమతులు కోరారు. అయితే అటవీశాఖ ఉన్నతాధికారులు, జెన్‌కో పరిధిలోనే అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని సూచించడంతో, శనివారం మరొకసారి జెన్‌కో అధికారుల బృందం ప్రత్యక్షంగా వివిధ స్థలాలను పరిశీలించింది. పరిశీలించిన స్థలాలపై సమగ్ర నివేదిక రూపొందించి, జెన్‌కో యాజమాన్యానికి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు సమాచారం. డంపింగ్ యార్డు ఏర్పాటుకు అవసరమైన పారిశ్రామిక, పర్యావరణ అంశాలను దృష్టిలో ఉంచుకుని తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈఈ బాస్కరరావు, ఏడీఈ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "ఆంధ్ర కేసరి" జయంతి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 23 :** మండలంలోనిమర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు.

శనివారంకళాశాల ప్రిన్సిపాల్ కె. సుధ అధ్యక్షత వహించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ...ప్రకాశం పంతులు గారిధైర్యసాహసాలు, దేశభక్తి, ప్రజాసేవలకు చేసిన కృషి గురించి వివరించారు. ఆయనను "నిజాయితీకి ప్రతీక"గా, "ఆంధ్ర కేసరి"గా గుర్తించడం వెనుక ఉన్న చారిత్రక అంశాలను విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని చరిత్ర విభాగ లెక్చరర్ జె. భువనేశ్వరి దేవి సమన్వయం చేశారు. ఆమె ప్రసంగిస్తూ ప్రకాశం పంతులు గారి స్వాతంత్ర్య పోరాటం, త్యాగం, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల బృందం తెలుగు అధ్యాపకురాలు డా.వికేటి మహాలక్ష్మి ,గణితం అధ్యాపకురాలు డా.మంగమ్మ, కెమిస్ట్రీ అధ్యాపకురాలు డా. విద్య ,జువాలజీ అధ్యాపకులు డా. కృష్ణ ,అర్థశాస్త్ర అధ్యాపకులు డా.శ్రీనివాసరావు ,ఇంగ్లీష్ అధ్యాపకురాలు డా. పుష్ప మరియు విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానం.




**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు23.పెన్ పవర్.**ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలై, ఇంటర్మీడియట్ తో సమానమైన వివిధ వృత్తి విద్యా కోర్సులలో పాసైన విద్యార్థుల నుండి డిగ్రీ లో వివిధ గ్రూపుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు శనివారం ప్రిన్సిపాల్ డా.టి.శ్రీవరం మీడియకు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఈ ఉన్నతమైన విద్యా శాఖ డిగ్రీప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ కావడంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె కోరారు. అనుభవం కల అధ్యాపకులు, విశాలామైన తరగతి గదులు, మంచి ల్యాబ్ పరికరములు,కంప్యూటర్లు,ప్రాజెక్టర్లు,లైబ్రరీ,ఎన్ ఎస్ ఎస్,ఆట మైదానాలు, అన్నిటికి మించి బాగా చదువుకోడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కళాశాల ప్రత్యేకతలు అని అన్నారు.కళాశాల లో బి.ఏ రెండు సెక్షన్ లు తో పొలిటికల్ సైన్స్.మేజర్ –ఎకనామిక్స్.మైనర్,బి కం,కంప్యూటర్ అప్లికేషన్స్,బి.ఎస్ సి బోటనీ మేజర్ –కెమిస్ట్రీ మైనర్,బి ఎస్సి కంప్యూటర్ సైన్స్. కంప్యూటర్ మేజర్ –మాథ్స్ మైనర్ గ్రూపులతో సబ్జెక్టులు ఉన్నాయని అర్హులైన వారు త్వరగా అప్లై చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొని సీట్ రిజర్వ్ చేసుకోవాలని కోరారు. అత్యున్నతమైన విద్యాబోధన తో పాటు వివిధ కంపిటేటివ్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తామని చెప్పారు.కాబట్టి గుమ్మలక్ష్మీపురం మండల పరిసర అబ్బాయిలు, అమ్మాయిలు ఎవ్వరైనసారే ఈ సువర్ణవకాశాని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రతిభను గుర్తిస్తూ, ఉన్నతాధికారుల సమక్షంలో 122 మందికి రివార్డులు

## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 23** :సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందిం చిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ, ఉన్నతాధికారుల సమక్షంలో 122 మందికి రివార్డులను అందజేసిన నగర పోలీసు కమీష నర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 122 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది నగర పోలీసు శాఖ నందు హెూంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డు లు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి గారు చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 122 మంది, హెూం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా ఈ రోజు క్రైమ్ మీటింగ్ కు నందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగిన ది.స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చి,కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రోలుగుంట అక్రమ మైనింగ్‌పై ఆర్డీవోను కలిసిన జనసేన ఇంచార్జ్ రాజు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 23)** :చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై శనివారం నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారిని కలిసిన ఆయన, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగ రాజు మాట్లాడుతూ కొన్ని క్వారీ యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతులు లేకుండా, మరికొన్ని యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ మైనింగ్ నిర్వహిస్తున్నాయని, అధికారులే మైనింగ్ యాజమాన్యాల పట్ల సానుకూల వైఖరిని కనబరుస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ శాఖ విజిలెన్స్ అధికారులు సమర్పించిన నివేదికలను కూడా స్థానిక అధికారులు పట్టించుకోకుండా క్వారీ యాజమాన్యాల అక్రమాలకు వంతపాడుతున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఆర్డిఓ, సంబంధిత క్వారీ యాజమాన్యాలకు తక్షణమే నోటీసులు పంపి అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రోలుగుంట మండల జనసేన అధ్యక్షులు బలిజ మహారాజు, బుంగ కోటి, చుక్కల శ్రీను, పరవాడ దొరబాబు, చింతల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు జి త్రినాథ్



**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 23 :-** చింతపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ కమిటీలో నూతనంగా నియమితులైన కార్యనిర్వాహక కార్యదర్శి గోపి నాయక శ్రీనాథ్,స్పందిస్తూ, ఎస్టీ సెల్ కమిటీలో తనకు అవకాశం కల్పించిన మండల టీడీపీ నాయకత్వానికి, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా, నూతన కార్యదర్శి గోపినాయక త్రినాథ్ మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ముఖ్యంగా చింతపల్లి మండలంలోని గిరిజనుల (ఎస్టీ) సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం ద్వారా స్థానిక గిరిజన ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభించిందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

# స్త్రీశక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను ప్రవేశపెట్టి



- స్త్రీ శక్తితోనే మహిళల్లో ఆర్థిక స్వావలంబన
- చంద్రబాబుకు మహిళలు నీరాజనాలు
- సీతంరాజు సుధాకర్ వెల్లడి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 23** :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతని మహిళల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థికస్వావలంబన కోసం ఈనెల 15వ తేదీన స్త్రీశక్తి పేరిట మహి ళలకు ఉచిత బస్సు సర్వీసులను ప్రవేశపెట్టి దేశంలోనే అత్యుత్తమ ప్రజానాయకుడి గాను, పాలనాదక్షుడు గాను పేరొందారని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి,ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు ఎన్నికల్లో కూటమి పార్టీలు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసులపై వారికి అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం 35వ వార్డు పండావీధిలో దక్షిణ నియోజకవర్గం లోని 14వార్డు లకు చెందిన మహిళలతో ఏర్పాటు చేసిన సమా వేశానికి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహిళలు బస్సులో నిలబడి ప్రయా ణించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒకటి,రెండు నెలల్లో 1700 కొత్త పోస్టులను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించారు ముఖ్యంగా విశాఖపట్నం రూరల్ ప్రాంతాల నుండి వ్యాపారాల కోసం విశాఖ పట్నం వస్తున్న మహిళలకు ఉచిత బస్సు సర్వీసుల వల్ల నెలకు 3000 రూపాయలకు పైగా ఆదా జరుగుతోందని ప్రతి మహిళ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉండాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటి ప్రయోజనాలు ప్రజలు పొందుతున్నారని మున్ముందు కూటమి ప్రభుత్వం మరిన్ని పథకాలు, సేవలను అందిస్తుందని చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అనేక ఆలోచనలు చేస్తున్నారని విశాఖపట్నం ను అన్ని రంగాల్లోనూ అగ్ర గామిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు ఈ సందర్భంగా సుధాకర్ ను మహిళలు శాలువా గజ మాల పూలకిరీటంతో సత్క రించారు ఈ సమావేశంలో కార్పొరేటర్లు విల్లూరి భాస్కర రావు,ఉరికిటి నారాయణ రావు కోడూరు అప్పల రత్నం గొలగాని వీరారావు,గోడె నరసింహాచారి,35వ వార్డు టిడిపి అధ్యక్షులు బుచ్చ రామిరెడ్డి,సీఎం రమణ, మైనార్టీ నాయకులు అబ్దుల్ చిన్న రహమాన్,మహిళా నాయకులు కేదారి లక్ష్మి, పద్మావతి,శ్రీదేవి,బుచ్చ కాంతమ్మ,రాధమ్మ చంద్రావతి మునెమ్మ, వెంకటరత్నం, సూరాడ రాజేశ్వరి,విల్లూరి చక్రవర్తి ఎర్నాకుల జగదీశ్వర రావు,వలిశెట్టి తాతాజీ నాయని నాగభూషణం, నాయని వెంకటరమణ తది తరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సెప్టెంబర్ 5 నుండి 7 వరకు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్




- బీచ్ రోడ్డు, ద పార్క్ హెూటల్ ప్రక్కనే గల ఎంజీఎం గ్రౌండ్స్ లో నిర్వహణ
- ఉత్తరాంధ్ర రుచులతో పాటు జాతీయ
- అంతర్జాతీయ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,ఆగస్టు 23 :-** జిల్లాలో సెప్టెంబర్ 5 నుండి 7 వ తేదీ వరకు వరకు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ను బీచ్ రోడ్డు, ద పార్క్ హెూటల్ ప్రక్కనే గల ఎంజీఎం గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ విసీ హాల్లో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రుచులతో పాటు జాతీయ అంతర్జాతీయ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ, హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియే షన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు ఈవెంట్ మేనే జర్ అసోసియేషన్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంద ని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6-00 నుంచి రాత్రి10-00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని తెలిపారు. సుమారు 30కి పైగా ఫుడ్ స్టాల్స్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, విశాఖ జిల్లా ప్రజలతోపాటు, ఉత్తరాంధ్ర ప్రజలు, టూరిస్టులు కొత్త రుచుల అనుభూతిని పొందే అవకాశం ఉందన్నారు. సన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో చెఫ్స్ అందరికీ కాంటెస్ట్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర వారసత్వంగా వచ్చిన వివిధ రకాల రుచులతో పాటు జాతీయ అంతర్జాతీయ రుచులను మరియు ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ ను కూడా టూరిస్టులకు, ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వీటితోపాటు ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విశాఖ జిల్లా ఖ్యాతి అంతర్జా తీయంగా పెంపొందించే విధంగా వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు సుమారు 15 వేల నుండి 20 వేల మంది వరకు ప్రజలు, టూరిస్టులు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.నగరంలో పర్యాటక రంగంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా యు హెచ్ 3 హెచ్ హెలికాప్టర్ మ్యూ జియం ను ప్రారంభోత్సవం చేయడం జరిగింద న్నారు. త్వరలో డబల్ డెక్కర్ బస్సులను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. యాత్రి నివాస్ ను మరలా పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అందులో గదులను ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.వైజాగ్ ఫెస్టివల్ నిర్వహణకు సుమారు 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని, అందులో టూరిజం శాఖ రూ. 5 లక్షలు, స్పాన్సర్ల ద్వారా కొంత మొత్తాన్ని, అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు నామినల్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని నగర ప్రజలు, పర్యాటకులు కొత్త అనుభూతిని పొందాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించి గోడ పత్రికలను టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ జగదీష్, జిల్లా టూరిజం అధికా రిని మాధవిలతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు

# నీలంపేటలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్ట్ 23) :**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ ఇన్‌స్పెక్టర్ రేవతమ్మ, ఎస్ఐ రాజారావు సమన్వయంతో నీలంపేట గ్రామంలో శనివారం విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గంజాయి వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు చూపుతుందని హెచ్చరించారు. గంజాయి సంబంధిత కేసులు, బాలలపై అఘాయిత్యాలపై ఫోక్సో చట్టం, సైబర్ మోసాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై గ్రామ ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఓటిపి మోసాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు, నకిలీ లోన్ యాప్‌లు, ఓఎల్ఎక్స్ మోసాల గురించి జాగ్రత్తలు సూచించారు. గ్రామస్తులు ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై మత్తు పదార్థాల నిర్మూలనలో తమ చొరవను చూపారు. గ్రామాలను గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి పూర్తిగా విముక్తం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు. సమాజం మెరుగుపడాలంటే ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు ప్రజలను కోరారు.

# చింతపల్లిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.
- ఎంపీడీవో సీతామహాలక్ష్మి




**చింతపల్లి పెన్ పవర్ ఆగస్ట్ 23:-** మండల కేంద్రంలోశనివారం వర్షాకాలం పరిశుభ్రతపై మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గిరిజన ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండేందుకు గృహాల యొక్క పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ఎంపీడీవో సిహెచ్. సీతా మహాలక్ష్మి అన్నారు.

మండల కేంద్రంలో వర్షాకాలం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ లో మానవహారం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించడానికి అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీనిని అవగాహనతో నివారించవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని తడి చెత్త పొడి చెత్త ఎలక్ట్రానిక్ వ్యర్థాలు గృహాలకు వచ్చే పంచాయతీ సిబ్బందికి అప్పగించాలన్నారు. వ్యాధులు సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి తగువిధంగా చికిత్స పొందాలన్నారు. ప్రజలు పంచాయతీ సిబ్బందికిసహకరిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని సాగించాలని ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఆమె కోరారు. మండల కేంద్రంలో ఎక్కడైనా చెత్త పేరుకుపోయి ఉంటే పంచాయతీ సిబ్బందికి లేదా ఎంపీడీవో కార్యాలయానికి నేరుగా సమస్యను చెప్పవచ్చును అన్నారు. పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి బి వి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ గడుతూరి స్వర్ణలత, ఏపీ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం, సీనియర్ అసిస్టెంట్ ఎన్ టి రామారావు, కూటమి నాయకులు రీమల ఆనందరావు, కదుల శ్రీనివాసరావు, వీరేంద్ర ,గాజుల శ్రీను, మధు, వంతల బుజ్జిబాబు సాగిన బాలకృష్ణ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రక్ డ్రైవర్లకు కంటి, హృదయ పరీక్షలు




**ములగాడ, పెన్ పవర్, ఆగస్టు 23 :** కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ట్రక్ డ్రైవర్లు, హెల్పర్ల కోసం కంటి %ఽ% కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరం లో 310 మంది పరీక్షలు చేయించుకున్నారు. 133 మందికి కంటి అద్దాలు, 145 మందికి వివిధ వ్యాధుల మందులు అందించారు. 90 మందికి ఈసీజీ, 2%ణ% ఎకో పరీక్షలు నిర్వహిం చగా, 14 మందికి రక్తపోటు, 11 మందికి మధుమేహం గుర్తించారు. ఇద్దరికి కంటిలో ముత్యమందు ఉన్నట్లు తేలింది.

ఈ కార్యక్రమానికి సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఽ% యూనిట్ హెడ్ సి హెచ్. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై, డ్రైవర్ల ఆరోగ్య భద్రతకు కంపెనీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇతర అధికారులు, వైద్యులు, సిఎస్ఆర్ బృందం పాల్గొన్నారు.

# ఏజెన్సీలో కుల రాజకీయాలు హానికరం

వైఎస్ఆర్సిపి గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 23 :-**ఏజెన్సీలో ఎన్ని రకాల కుల రాజకీయాలు చేసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఢీకొనే సత్తా ఎవరికి లేదని ఆ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ఉద్ఘాటించారు శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కుల మత రాజకీయాలు చేయడం వలన రాణించిన దాఖలాలు చరిత్రలో లేవని ఏజెన్సీలో కూడా ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయని రాజకీయ వ్యక్తుగా ఎదగాలంటే కచ్చితంగా అన్ని సామాజిక వర్గాలని కలుపుకొని ముందుకెళ్లిన్నాడే ప్రజాప్రతినిధులుగా రాణించి ప్రజలకు సేవ చేయగలుగుతారని ఆయన వివరించారు ప్రస్తుతం సామాజిక వర్గ పరిస్థితులు బహిరంగ రాజకీయాలకు దారితీస్తున్నాయని గతంలో పోల్చుకుంటే రాజకీయ పనితనం వ్యక్తిత్వం పార్టీ యొక్క స్థితిగతులు విధివిధానాల వల్ల కులాల కతీతంగా ఎందరో ప్రజా ప్రతినిధులు అయ్యారని ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులుగా మన ప్రాంతాన్ని పాలించారని ఇప్పుడు సామాజిక వర్గాలంటూ పబ్లిక్ గా మీటింగ్ పెడుతూ కులచిచ్చు రేపడం వలన జాతి వివక్షత ఏర్పడి రిజర్వేషన్లు కూడా పోయే ప్రమాదం చోటుచేసుకుందని ఇంతవరకు మన ఏజెన్సీలో ఆరోగ్యకరమైన రాజకీయాలు చోటుచేసుకున్నాయని కలిసి ఉంటే కలదు సుఖము అనే నినాదంతో ప్రజలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు ముందుకు వెళ్తున్నారని కుల ప్రస్తావన లేని మతప్రస్తావని రాజకీయాలు ఏజెన్సీలో జరిగితే అందరికీ మంచిది అన్నారు




# జీవీఎంసీ 91, 92వ వార్డుల్లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 23 :** స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంలో జీవీఎంసీ 91వ వార్డుల్లో బాజిజంక్షన్, గోపాలపట్నం జాతీయ డెంగ్యూ, మలేషియా నివారణ మాసోత్సవాలు నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ నివాస ప్రాంతంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు జీవీఎంసీ పారిశుద్ధ్య, మలేరియా సిబ్బంది ద్వారా పరిసరాలను, నీటి నిల్వలను పరిశుభ్రపరుచుకోవాలని తెలిపారు.

అలాగే జీవీఎంసీ 92 వ వార్డు, మేఘాద్రి గెడ్డ, గురుకుల పాఠశాల పరిధిలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంలో జాతీయ డెంగ్యూ, మలేషియా నివారణ మాసోత్సవాలు నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రియదర్శిని మరియు వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు మాట్లాడుతూ నివాస ప్రాంతంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు జీవీఎంసీ పారిశుద్ధ్య, మలేరియా సిబ్బంది ద్వారా పరిసరాలను, నీటి నిల్వలను పరిశుభ్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ అప్పలనాయుడు, కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, నరవ అనూష, ఉప్పెటి శివ, పట్నాల అరుణ్ కుమార్, వర్మ, నాగేంద్ర ఎస్ ఎస్ కెవి రమణ,

సానిటరీ ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, మలేరియా ఇన్స్పెక్టర్ దాలినాయుడు, సచివాలయం కార్యదర్శులు, జీవీఎంసీ సిబ్బంది మరియు మలేరియా పాల్గున్నారు. 92వ వార్డు అధ్యక్షులు కంపర ఆనంద్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోపి, సచివాలయం కార్యదర్శులు, జీవీఎంసీ సిబ్బంది మరియు మలేరియా సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# సెలూన్ షాపులున్న నాయి బ్రాహ్మణలు ఉచిత విద్యుత్ ఉపయోగించుకోవాలి

- విశాఖజిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 23 :** విశాఖ జిల్లాలో సెలూన్ షాపులో ఉన్న వాళ్ళందరూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ని ఉపయోగించుకోవాలని విశాఖజిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు అన్నారు. ఈ సందర్భంగా నరవ పైడిరాజు మాట్లాడుతూ ఎన్డిఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు మన కులంపై దయవుంచి ఉచిత విద్యుత్తుని ఇవ్వటకు అంగీకరించారన్నారు. అవకాశం ఉన్న వారందరూ విశాఖ జిల్లాలో ఉన్న తూర్పు, దక్షిణం, ఉత్తరం, పశ్చిమ నియోజకవర్గాలు మరియు గాజువాక, భీమిలి, పెందుర్తి నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణ సభ్యులు మీ సెలూన్ షాప్స్ లేబర్ సర్టిఫికెట్, మీ క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, ఒరిజినల్ కరెంట్ బిల్, షాప్ అగ్రిమెంట్ కాపీ, మీ ఆధార్ జిరాక్స్, షాప్ ఫోటో మీరు ఉండేటట్టు తీసుకొని, మీ కరెంట్ ఆఫీస్ ఏఈకి, మా షాప్ కి ఉచిత కరెంటు కల్పించండని ఒక లెటర్ రాసి, మన జీవో కాఫీని, జత చేసి ఇవ్వవలెను. మీ షాపులకి 200 యూనిట్లు ఉచిత కరెంటుగా పొందుతారని, మరిన్ని వివరాలకు.9885071617 ఈ ఫోన్ నెంబర్ ని సంప్రదిస్తారని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు అన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలకు సేవలందించాలి

• డి.ఐ.జి గోపీనాథ్ జట్టి



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 23 :**విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశంలో విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం. బబిత, జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.డి.ఐ.జి మాట్లాడుతూ, విద్యా ర్థుల్లో గంజాయి వ్యసనం ఆందోళనక రమని, అలవాటు పడిన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందించాలన్నారు. మహిళా హాస్టల్స్‌లో భద్రతా చర్యలు తప్పనిసరి చేయా లని, సైబర్ నేరాలపై అవగాహన పెంచాలని, ఆయుధాలపై కట్టుదిట్టమైన తనిఖీలు చేయా లని సూచించారు.ప్రిన్సిపల్ జడ్జి బబిత న్యాయస్థానాల్లో కేసులు వేగంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ అంబేద్కర్ రహదారి భద్రత, సిసి కెమెరాలు, డ్రోన్ల ఏర్పాటు పై వివరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గంజాయి నియంత్రణ చర్యలు, డైనమిక్ చెకింగులు, గ్యాంగ్‌లపై నిఘా, మహిళా భద్రతా కార్యక్రమాలు వివరించారు.

ఈ సందర్భంగా శక్తి యాప్‌పై ప్రత్యేకంగా రూ పొందించిన షార్ట్‌ఫిల్మ్‌ను డి.ఐ.జి ఆవిష్కరిం చారు. గంజాయి కేసుల్లో ఫైనాన్షియల్ ఇన్వె స్టిగేషన్‌లో కృషి చేసిన అధికారులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23 :** విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శనివారం సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం, స్వామివారి దర్శనంలో పాల్గొన్నారు. వీరికి ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు, అర్చకులు నాదస్వర వాద్యాలతో, వేదమంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు.

ముందుగా మేయర్, ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని, అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

తరువాత స్వామివారి శేష వస్త్రాన్ని అందజేసి సత్కరించారు. అనంతరం సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు



విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, పెన్ పవర్, ఆగస్టు 23 :** ఋతుపవనాల సందర్భంగా వర్షాకాలంలో సంభవించే ఇబ్బందులను ఎదుర్కొనేందుకు, వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలసి సింహాచలం దేవస్థానం పుష్కరిణి కోనేరు ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు నెలలో ప్రభుత్వం సూచించిన మాన్సూన్ హైజిన్ ఋతుపవనాల సందర్భంగా వర్షాకాలంలో కలుగు ఇబ్బందులపై, వ్యాధుల నివారణ పై ప్రత్యేక కార్యాచరణగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని తద్వారా సీజనల్ వ్యాధులు సంభవించకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. చెరువులు, కోనేరులు పరిశుభ్రపరుచుకోవాలని, పుష్కరిణి కోనేరు వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం మంచి శుభ పరిణామమని, సింహాచలం దేవస్థానానికి వచ్చే భక్తులు ముందుగా పుష్కరిణిలో స్నానమాచరించేవారని అనంతరం దైవదర్శనం చేసుకునే వారన్నారు. కేవలం తెప్పోత్సవం జరుగుతున్నప్పుడే అందంగా తీర్చిదిద్దుతున్నారని, అలాకాకుండా నిత్యం భక్తులు వస్తున్నందున పుష్కరిణిను అభివృద్ధి పరిచి, పచ్చదనంతో ఆహ్లాదంగా అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కు మేయర్ సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెంది వ్యాధులు సంభవిస్తాయని, కాలువలలో అడ్డంకులు ఏర్పడి పొంగిపొర్లుతాయని , ప్రజలు వ్యర్థాలను రోడ్డుపై కాలువల్లో పడవేయకుండా డస్ట్ బిన్లలో వేరుచేసి రోజు జీవీఎంసీ వాహనాలకు అందించాలని, ప్రజలు పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి జీవీఎంసీ తో భాగస్వామ్యం కావాలని మేయర్ తెలిపారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరెంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజలు భాగస్వామ్యంతో పరిసరాల పరిశు భ్రత పై ప్రత్యేక దృష్టి సారించి వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా "మన ఆరోగ్యం- మన బాధ్యతనే" నినాదంతో ప్రజలందరూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో పాల్గొని, భాగస్వామ్యం కావాలని అన్నారు. మన ఇంటి పరిసరాల పరిశుభ్రతే కాకుండా మన చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రత పై కూడా అవగాహన కలిగి ఉండాలని, కాలువలలో త్రాగు నీటి పైపులైన్లు కలవడం వలన నీరు కలుషితమై డయేరియా వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు నిత్యం పర్యవేక్షణ జరపాలన్నారు. నివాసిత సంక్షేమ సంఘాలు కూడా ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలంలో సింహాచలం కొండపై నుండి వర్షపు నీరు కొండ కింద రోడ్లపై పొంగిపొర్లకుండా సమీప కాలువలలో కల్వర్ టెంపుల్ కింద వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రతా చర్యలు నిత్యం చేపట్టాలని జోనల్ కమిషనర్ కు కలెక్టర్ ఆదేశించారు. సింహాచలం దేవస్థానం ఆవరణలో కొండ కింద నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాధరావుకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నగర పరిశుభ్రతకు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఒక సంజీవినిలా ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ వర్షాకాలంలో సంభవించే వ్యాధులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని కోరారు. వ్యర్థాలను డస్ట్ బిన్లలోనే విభజించి నిత్యం జీవీఎంసీ వాహనానికి అందించాలని , అలాగే రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో వ్యర్థాలను పడవేయరాదని తద్వారా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ ,డయేరియా వ్యాధులు సంభవిస్తాయన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన , ప్రకృతి ప్రసాదించిన మట్టి తో తయారుచేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని, వాటిని ఇదే పుష్కరిణిలో ఈ ప్రాంత వాసులు నిమజ్జనం చేసుకోవాలని, లేదా ఇంటి వద్ద ఒక తొట్టెలో నిమజ్జనం చేయాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. సింహాచలం ప్రాంతం బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి త్వరలోనే టిడిఆర్లు జారీ చేస్తామని కమిషనర్ తెలిపారు. అనంతరం సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రినాధరావు మాట్లాడుతూ పర్యావరణహితంగా తయారుచేసిన బయోడీగ్రేడ్బుల్ కవర్లను స్వామి వారి ప్రసాద పంపిణీకి వినియోగిస్తున్నామని, తిరుమల పుష్కరిణిలో భక్తులు స్నానమాచరించి దైవ దర్శనం చేసుకుంటారని, అలాగే సింహాచలం నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పుష్కరిణిలో స్నానం ఆచరించేందుకుగాను పుష్కరిణిని అభివృద్ధి పరచాలని మేయర్ ను , కలెక్టర్ ను కోరారు. అనంతరం కార్పొరేటర్ పి.వి. నరసింహం మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పుష్కరిణి వద్ద నిర్వహించడం చాలా సంతోషమని, పుష్కరిణి ని మరింత అభివృద్ధి పరచాలని, అలాగే బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టీడీఆర్ లు జారీ చేయాలని మేయర్ ను కోరారు. అనంతరం మేయర్, కలెక్టర్, కమిషనర్ అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించి, మాన్సూన్ హైజిన్ పోస్టర్ను విడుదల చేశారు. పుష్కరిణి ఆవరణలో అందరూ మొక్కలు నాటి, పుష్కరిణి కోనేరులో దోమల నియంత్రణకు గంబుషియా చేపలను విడుదల చేశారు. వినాయక చవితికి అందరూ మట్టి ప్రతిమలనే పూజించాలని సూచిస్తూ, మట్టి వినాయక ప్రతిమలను అందరికీ అందిస్తూ వారు అవగాహన కల్పించారు.

అనంతరం నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సబ్సిడీ పై ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన 1 జెసిబి, 2 చైన్ మౌంటెడ్ మిషన్ జేయస్ 81 వాహనాలను (ఒక వాహనం విలువ రూ.37 లక్షలు, లబ్ధిదారులకు మేయర్ అందించారు. జెసిబి వాహనాన్ని స్వయంగా మేయర్ నడిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, యుసిడి- ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం.సత్యవేణి, జోనల్ కమిషనర్ బి.హేమవతి, డిడిహెచ్- ఎం.దామోదరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి ,సహాయక వైద్యాధికారి అప్పలనాయుడు, బయాలజిస్ట్ సాంబమూర్తి, సానిటరీ సూపర్వైజర్ వెంకటరమణ, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి కోఆర్డినేటర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.







# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అవగాహన కార్యక్రమం

## వర్షాకాలంలో మరిగించి లేదా ఫిల్టర్ చేసిన నీటినే తాగాలని జిల్లా ఎస్పీ







**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 23 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఫేజ్-2లో భాగంగా, 4వ శనివారం నాడు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో వర్షాకాలంలో వరదలు మరియు అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటిని తప్పనిసరిగా మరిగించి, లేదా ఫిల్టర్ చేసి మాత్రమే తాగాలని, బయట ఆహారం తీసుకోవడం నివారించుకోవాలని, ఇంటి ప్రాంగణం మరియు పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసి దోమల పెంపకాన్ని అరికట్టాలని, చెత్త మరియు మురుగు నీటి నిల్వలను వెంటనే తొలగించాలని

సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు తమ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా తీవ్ర వాతావరణ పరిస్థితులకు ముందస్తు చర్యలు తీసుకోవడం, వరదల వల్ల మానవ ప్రాణ మరియు ఆస్తి నష్టాలను తగ్గించడం, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మరియు ఇతర అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే తక్కువ లోతు మరియు లోతైన వర్షపు నీటి కాలువలను శు భ్రపరచడం, దోమలు గుడ్లు పెట్టే నీటి నిల్వలను తొలగించడం, ఫాగింగ్ ద్వారా దోమల నివారణ చర్యలు చేపట్టడం, విపత్తు పరిస్థితులలో సకాలంలో స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డిఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యరావు, లక్ష్మి, సురేష్, రామకృష్ణ ఎస్సైలు ప్రసాద్, మల్లేశ్వరరావు, శిరీష తదితర పోలీసులు పాల్గొన్నారు.

# అప్పన్న సన్నిధిలో వైభవంగా అమావాస్య గ్రామ తిరువీధి ఉత్సవం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలంలో శ్రీ వరాహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం నందు ఈ రోజు సింహాద్రి అప్పన్న సన్నిధిలో వైభవంగా అమావాస్య గ్రామ తిరువీధి జరిగింది. శ్రీ స్వామి వారిని చూసిన భక్తులు పులకించిపోయారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.ద

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు




గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 23:**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన మద్యం సేవించి వాహనం నడిపిన కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రక్కన బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ముగ్గురిపై కేసు నమోదు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపరచగా 3600 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ నెలలో జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణ కొరకై పలుచోట్ల వాహనాలు తనిఖీ చేపట్టి ఓవర్ స్పీడ్ హెల్మెట్ ధరించకపోవడం డాక్యుమెంట్ లేకపోవడం వంటి నిబంధనలను మించిన వారిపై 52 ఈ చలానాలను విధించి సుమారు 45 వేల రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందన్నారు. ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు నివారణ పై అవగాహన కల్పించడం జరిగిందని ముఖ్యంగా గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ ప్రమాదం జరిగిన మొదటి గంట ప్రాధాన్యతను డ్రైవర్లకు వివరించడం జరిగిందన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఆయన హెచ్చరించారు.

## ఆది కర్మయోగి పై సమావేశం



**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 23 :** శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఆది కర్మయోగి పై సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గిరిజన ప్రాంతాలను అభివృద్ధి దిశగా చేయుటకు అందరూ ఉద్యోగులు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. సచివాలయం సిబ్బంది ప్రతి గ్రామంలో రోడ్లు విద్యా వైద్యం త్రాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేసారు. గిరిజనుల సహాయ సహకారాలతో విలేజ్ విజన్ మ్యాప్ ను తయారు చేయాలని శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మాస్టర్ ట్రైనర్ కే బాపన్న దొర, ఐ మణికంఠ, సుందరి,తాతబ్బాయి దొర, ఎస్ ఎస్ ఎస్ రాజు, లావన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు

, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## సింహాచలంలో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శుభ్రత కార్యక్రమాలు






**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 23 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈరోజు 4వ శనివారం ఆలయ ప్రాంగణం మరియు సింహగిరి పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించింది. ?ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, శానిటేషన్ విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి పంతం శ్రీనివాస్ మరియు ఇతర ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా రాజగోపురం ఎదురు ప్రాంగణం, నక్షత్రవనం, మరియు కొండపై పరిసరాలను శుభ్రం చేశారు. ?శుభ్రత కార్యక్రమాల అనంతరం, "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కలిసి ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞలో ప్రతిరోజూ పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించడం, స్వచ్ఛత కోసం శ్రమదానం చేయడం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించడం, మరియు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావడం వంటి ముఖ్య అంశాలు ఉన్నాయి. ?ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారులు కంచి మూర్తి, త్రిమూర్తులు, సత్యవాణి, ఆఫీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## అన్నదేవరపేటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 23:**మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిగమించేందుకు ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో భారీ ఉష్ణోగ్రతలను నియంత్రించ వచ్చని, కనుక ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించి జీవావరణాన్ని కాపాడాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ వాడకం పెనుభూతం లాంటిదని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయకుంటే మన భావితరాలకు పెనుముప్పు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వి.ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి, చెవ్వూరి బంగార్రాజు, ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి, కైగాల శ్రీను, కాకర్ల శ్రీను, మద్దిపాటి ప్రకాశం, గజ్జరం దత్తుడు, అనపర్తి ప్రసాద్, కొప్పాక జవహర్ విజయానంద కుమార్, నామా నాని, ఉప్పులూరి రమేష్, దొడ్డపనేని గాంధీ, అన్నమరెడ్డి సత్తిబాబు, అన్నమరెడ్డి రమణ, తిగిరిపల్లి కనకరత్నం కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడేళ్ల నాగేంద్రగౌడ కుటుంబాన్ని పరామర్శించిన: కరుటూరి నరసింహారావు

### ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపిన కరుటూరి





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 23:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుడేళ్ల నాగేంద్రగౌడ తల్లి గుడేళ్ల సత్యవతి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో కోనసీమ నీటి ప్రాజెక్టు వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

ముందుగా సత్యవతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, అనంతరం ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ర్యాలి గ్రామ టిడిపి అధ్యక్షుడు పెండెం వెంకన్న, బూతు ఇన్చార్జులు అత్తిలి వెంకట్, పల్లెటి నరసయ్య, అత్తిలి చిరంజీవి, గ్రామ మాజీ సర్పంచ్ పల్లెటి ధనలక్ష్మి, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జెలెన్ స్కీ-పుతిన్... నూనె-వెనిగర్.. కలపలేం: ట్రంప్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణ స్నేహితులను పాలు-నీళ్లతో పోల్చుతాం... వీరిని ఎంతకూ విడదీయలేం. అలాగే ఇద్దరు బద్ధ శత్రువులను ఉప్పు-నిప్పుతో పోల్చుతాం.. వీరిని అసలు కలపడం సాధ్యం కాదని అర్థం. ఇప్పుడు ఉక్రెయిన్-రష్యా అధ్యక్షులు జెలెన్ స్కీ-పుతిన్ లను ఇదే విధంగా అభివర్ణించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఔను మరి.. ఆ రెండు దేశాల మధ్య మూడున్నరేళ్లుగా యుద్ధం సాగుతోంది. ఈ సమయంలో ప్రపంచమంతా ఎంతోకొంత మారింది...! కానీ, పుతిన్-జెలెన్ స్కీల మధ్య వైరం మాత్రం ఇంకా పెరిగిందే కానీ తగ్గలేదు.

**యుద్ధం ప్రారంభంలోనే..**

2022 ఫిబ్రవరిలో మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. పుతిన్-జెలెన్ స్కీ భేటీ అవుతారంటూ అప్పట్లోనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. తటస్థ దేశం దీనికి వేదిక అవుతుందని భావించారు. కానీ, అలాంటిదేమీ లేదు. ఇప్పుడు ట్రంప్.. ఆ ఇద్దరు బద్ధ విరోధులను కలవడం అంటే సాధ్యం కాదనే అర్థం వచ్చేలా మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రయత్నాలపై రెండు వారాల్లో ముఖ్య నిర్ణయం తీసుకుంటామని, కానీ, పుతిన్-జెలెన్ స్కీ సమావేశం నూనె-వెనిగర్ లను కలపడం అంత కష్టమని వ్యాఖ్యానించారు.

**యుద్ధం ముగిస్తారా? మా ఫ్యాక్టరీపై దాడి చేస్తారా...?**

యుద్ధం ముగింపులో పుతిన్-జెలెన్ స్కీ కలిసి పనిచేస్తారా? అన్నది తనకు స్పష్టత లేదని... మున్ముందు వారి మధ్య సమావేశానికి తాను హాజరవుతానో లేదోనని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, తాజాగా రష్యా డ్రోన్లతో పెద్దఎత్తున ఉక్రెయిన్ పై విరుచుకుపడింది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ఫ్యాక్టరీ దెబ్బతిన్నది. దీనిపై ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు రష్యాపై భారీ ఆంక్షలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను యుద్ధం ముగించాలని చూస్తుంటే.. పుతిన్ మాత్రం భిన్నంగా వెళు_న్నారని అన్నారు.

**రెండు వారాల సమయంలో...**

మూడున్నరేళ్ల యుద్ధం ముగింపుపై పుతిన్-జెలెన్ స్కీ ఏమనుకుంటున్నారనేది స్పష్టత రావడానికి తనకు రెండు వారాలు పడుతుందని ట్రంప్ అన్నారు. వారిద్దరూ ఓ ఒప్పందం చేసుకోకుంటే తానే నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. అది భారీ ఆంక్షలా? సుంకాలా? ఒకవేళ రెండూ కావొచ్చన్నారు. కాగా, ట్రంప్.. ఇప్పటికే పుతిన్ తో అలస్కాలో సమావేశం అయ్యారు. యూరోప్ దేశాల అధినేతలతో కలిసి జెలెన్ స్కీతో కూడా భేటీ అయ్యారు. ఇక మిగిలింది పుతిన్-జెలెన్ స్కీలను కూర్చోబెట్టడమే. ఆ పని చేస్తున్నామని ప్రకటించారు. త్రైపాక్షిక సమావేశానికి తాము సిద్ధమేనని జెలెన్ స్కీ చెప్పారు.

# పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ ఎప్పుడూ భారతదేశం మీద పగ సాధించాలని, భారతదేశాన్ని నాశనం చేయాలని ప్లాన్ వేయడం తప్ప ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకునే ప్రయత్నాలు అయితే చేయడం లేదు. ఒకప్పుడు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ భారతదేశం ఆర్థిక వ్యవస్థకు సరి సమానంగా ఉండేది.అలాంటి పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.. మరి ఇంతకీ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకీ క్షీణించడానికి కారణం ఏంటి..? ఎందుకు పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుంది?అనేది ఇప్పుడు తెలుసుకుందాం..పాకిస్తాన్ ఎప్పుడూ మతపరమైన తీవ్రవాదాన్ని రెచ్చగొడుతూ ఆర్థిక వ్యవస్థపై శ్రద్ధ పెట్టడం మానేసింది. మతపరమైన తీవ్రవాదం పెరగడం వల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తోంది అని కొన్ని నివేదికల్లో తేలింది. అయితే ది ఎక్స్ప్రెస్ ట్రిబ్యూట్ నివేదిక 2023 జనాభా, గృహ గణన నుండి పొందిన డాటా ప్రకారం..పాకిస్థాన్లో దాదాపు 6 లక్షల మసీదులు,36వేల మతపరమైన సెమినరీలు ఉన్నాయి. ఇక 23 వేల కర్మాగారాలు మాత్రమే ఉన్నాయి అంటూ తెలియజేసింది.. ఇక ప్రణాళిక మంత్రి అహ్సాన్ ఇక్బాల్ విడుదల చేసిన 2023 జనాభా లెక్కల నివేదిక ప్రకారం చూస్తే.. పాకిస్థాన్లో 23 వేల కర్మాగారాలు, 6,04,300 చిన్న ఉత్పత్తి యూనిట్లు, 2,42,000 పాఠశాలలు, 11568 కాలేజీలు,214 యూనివర్సిటీలు,6,04,000 మసీదులు, 36,331 మదర్సాలు ఉన్నాయని తెలిపారు.

అయితే పాకిస్తాన్లో ఉన్న పాఠశాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, వీటిలో 11,568 కాలేజీలు ఉన్నాయని,వీటిలో ప్రైవేట్ రంగం వాటా కూడా కొంచెం ఎక్కువగానే ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఇక ఈ నివేదిక ప్రకారం సింధు ప్రావిన్సులు, పంజాబ్, కరాచీ ప్రాంతం ఆర్థిక సంస్థలు, శ్రామిక శక్తి రెండిట్లోనూ అత్యధిక సాంద్రతను కలిగి ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వా , బలచిస్తాన్ లు అశాంతితో కూడిన ప్రదేశాలు. పాకిస్తాన్ దేశం మొత్తంలో 29,836 ప్రభుత్వ కార్యాలయాలు,10,452 సెమీ గవర్నమెంట్ ఆఫీసులు, అలాగే 19,645 బ్యాంకులు ఉన్నాయి..

అయితే పాకిస్తాన్ ఆర్టిక వ్యవస్థ దెబ్బ తినడానికి కారణం అక్కడ ఉన్న వ్యాపారాలు చాలా వరకు చిన్న తరహావే. ఈ వ్యాపారాలు కొద్ది మందికి మాత్రమే ఉపాధిని కల్పిస్తున్నాయి. అలా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అక్కడి ప్రజలకు సరైన ఉపాధి లేకపోవడమే. ఎప్పుడు మతపరమైన కల్లోలాలు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం తప్ప ప్రజలకు సరైన ఉపాధి కల్పించలేకపోతుంది పాకిస్తాన్ గవర్నమెంట్. అందుకే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకి క్షీణిస్తోంది అని కొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి..

# పెద్దాపురంలో సీఎం చంద్రబాబు బహిరంగ సభ

## "ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం"






పెద్దాపురం, కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్‌పవర్, ఆగస్టు 23: కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటుగా ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమమే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**అభివృద్ధి - పరిశుభ్రతపై దృష్టి**

"స్వర్ణాంధ్ర కావాలంటే మన ఆలోచనా విధానం మారాలి" అని సీఎం పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, కానీ చెత్త తొలగించలేదని విమర్శించారు. "అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్త నిర్మూలన కార్యక్రమాన్ని మొదలు పెడతాం. చెత్త నుంచి కూడా సంపద సృష్టించవచ్చు" అని వివరించారు.

**వైసీపీపై ఘాటు విమర్శలు**

చంద్రబాబు వైసీపీపై మండిపడ్డారు. "గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసింది. అరాచక పాలన కొనసాగింది. ప్రజా ఆరోగ్యాన్ని గాలికొట్టేసింది. తప్పుడు వార్తలు రాయించేందుకే పత్రిక పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చారు" అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు అలాంటి వారిని దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

**సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు**

సీఎం మాట్లాడుతూ పలు హామీలు, భరోసాలు ఇచ్చారు: పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ.రైతులకు అన్నదాత సుఖీభవ కింద డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.

40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, పుణ్యక్షేత్ర యాత్రలు సులభమవుతున్నాయని వివరించారు.సీ వీడ్‌తో ఆదాయం పెంచేందుకు చర్యలు, లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు.పోలవరంను 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, విశాఖకు రైల్వే జోన్ వస్తోందని వివరించారు.

**బాబు వ్యాఖ్యలు - సభికుల్లో ఉత్సాహం**

"ఓటు వేయడంలో కూడా పది సార్లు ఆలోచించాలి. అప్పుడే రాష్ట్రం ముందుకు సాగుతుంది. వైకుంఠపాళీ ఆటలు వద్దు.. మనకు అభివృద్ధి కావాలి, పేదరికం పోవాలి" అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతిని మహానగరాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**ప్రత్యేక ఆకర్షణ**

సభలో భాగంగా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన బుర్రకథ గానం కార్యక్రమం జనాన్ని ఆకట్టుకుంది. సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సీఎం ప్రసంగానికి చప్పట్లు కొట్టారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పేద విద్యార్థులకు వరం






**ఎమ్మెల్యే ఆనందరావుకు అభినందనలు**

**హర్షం వ్యక్తం చేసిన పి డి ఎస్ యు విద్యార్థి సంఘం**

అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 23 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంనకు జిల్లా నలుమూలల నుండి ఉన్నత విద్య అభ్యసించడానికి జిల్లా కేంద్రానికి ఎంతో మంది నిరుపేద విద్యార్థులు వస్తున్న నేపథ్యంలో అమలాపురంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఈ నేపథ్యంలో గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు సుదీర్ఘమైన పోరాటం నిర్వహించిందని అధికారులు ప్రజా ప్రతినిధులకు అనేక సార్లు విన్నవించి విద్యార్థులతో ఉద్యమం నిర్వహించిందని ఉద్యమ ఫలితంగా పేద విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు చేసిన కృషి. పట్టుదల వలన నేడు అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని, పేద విద్యార్థులకు వరంగా మారిందని, ఆర్థికపరమైన ఇబ్బందుల వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థుల్లో ఆనందం కలిగించిందని 75 సంవత్సరాల డిగ్రీ కళాశాల కల ఫలించిందని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తెలిపారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆనందరావు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారికి పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం, అమలాపురం పరిసర ప్రాంత విద్యార్థులు. ప్రజలు. మేధావుల తరపున అభినందనలు తెలియజేశారు. జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) పాలిటెక్నిక్ ఐటిఐ ఇంజనీరింగ్ కళాశాల లాంటి ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అమలాపురంలో ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని రేవు తిరుపతిరావు సూచించారు.



# బౌలింగ్ కోసం ఆ మూడింటినీ బుమ్రా వదిలేశాడు: భరత్ అరుణ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: జస్‌ప్రీత్ బుమ్రా పేరు చెప్పగానే మనకు అతడి యూనిక్ యాక్షన్, సర్రున దూసుకొచ్చే బంతులే గుర్తుకు వస్తాయి. అయితే దీని కోసం బుమ్రా ఎంతో కష్టపడ్డాడు. ఎన్నో త్యాగాలు చేశాడు. బౌలింగ్‌లో మరింత వేగం కోసం తనకిష్టమైన మూడు ఆహారాలనూ వదిలేశాడు. ఈ విషయాన్ని టీమ్ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ తెలిపాడు. అలాగే బుమ్రా బౌలింగ్ యాక్షన్ వల్ల అతడి శరీరం చాలా ఒత్తిడికి గురైంది. దీంతో అతడి కోసం ప్రత్యేక ప్లాన్‌ను సిద్ధం చేశానని అప్పటి రోజులను భరత్ గుర్తుకు తెచ్చుకున్నాడు. 'ఫిట్‌నెస్ అనగానే మనకు విరాట్ కోహ్లీ గుర్తుకు వస్తాడు. కానీ ఈ విషయంలో జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఏం తక్కువ కాదు. 2013లో బుమ్రా అండర్-19 క్యాంప్‌లో భాగంగా సెలెక్షన్ కోసం ఎన్‌సీఏకు (%చీజూ%) వచ్చాడు. అతడు తుది జట్టులో లేడు. కానీ నేషనల్ క్రికెట్ అకాడమీ క్యాంప్‌నకు వచ్చిన 30 మంది సభ్యుల్లో ఉన్నాడు' అని భరత్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు.

'అప్పట్లో బుమ్రా మరీ వేగంగా బంతులేయలేకపోయాడు. దీంతో మేం ఫిజియో, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో మాట్లాడాం. మేమంతా అతడి యాక్షన్ జోలికి వెళ్లకూడదనుకున్నాం. ఎందుకంటే అది యూనిక్ యాక్షన్. దాంతో చాలా పేస్ జనరేట్ చేయొచ్చని మాకు అనిపించింది. కానీ అదే సమయంలో ఆ యాక్షన్ వల్ల అతడి శరీరం మీద తీవ్రమైన ఒత్తిడి పడుతుందని గుర్తించాం' అని భరత్ పేర్కొన్నాడు. ఆ సమయంలో బుమ్రాతో తాము మాట్లాడిన విషయాన్ని వెల్లడించాడు. 'మేం బుమ్రాను పిలిచి అతడితో మాట్లాడాం. ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ఫిజికల్‌గా కూడా ఫిట్‌గా ఉండాలని అతడికి సూచించాం. డైట్, వ్యాయామం, చేయాల్సిన త్యాగాల గురించి వివరించాం. బుమ్రా కూడా వెంటనే తనను తాను మార్చుకున్నాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రారంభించాడు. జిమ్‌లో వర్క్ అవుట్లు మొదలు పెట్టాడు. అచ్చం విరాట్ కోహ్లీలానే ఫిట్‌నెస్ కోసం అంకితభావంతో కృషి చేశాడు. బుమ్రాకు బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్స్ అంటే చాలా ఇష్టం. కానీ వాటిని మరుక్షణమే వదిలేశాడు. రుచికరమైన ఆహారం కంటే.. తనకు బౌలింగే ఇష్టం అని చాటి చెప్పాడు' అని భరత్ అరుణ్ గుర్తుచేసుకున్నాడు.

టీమ్ఇండియా ఇటీవలే ఇంగ్లాండ్‌లో పర్యటించింది. అందులో భాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడాడు. వీటిలో 14 వికెట్లు పడగొట్టాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రకటించిన భారత జట్టులో కూడా బుమ్రా స్థానం సంపాదించాడు.

# ఆసియా కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు ప్రకటన

## సెప్టెంబరు 9 నుంచి ఆసియా కప్ సమరం

## ఇప్పటికే జట్లను ప్రకటించిన భారత్, పాక్

## తాజాగా 16 మందితో బంగ్లాదేశ్ జట్టు ఎంపిక



**హైదరాబాద్ పెన్ పవర్:** మరికొన్ని రోజుల్లో ఆసియా క్రికెట్ సమరానికి తెరలేవనుంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ క్రికెట్ యుద్ధం సెప్టెంబరు 9 నుంచి సెప్టెంబరు 28 వరకు యూఏఈలో నిర్వహించనున్నారు. ఇప్పటికే టీమిండియా, పాకిస్థాన్ ఆసియా కప్ టోర్నీ కోసం తమ జట్లను ప్రకటించాయి. తాజాగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా 16 మందితో జట్టును ప్రకటించింది. లిట్టన్ దాస్ కెప్టెన్సీలో అనుభవజ్ఞులు, యువకుల కలబోతగా జట్టు ఎంపిక జరిగింది. ఆసియా కప్ టోర్నీలో ఈసారి మొత్తం 8 జట్లు పాల్గొంటుండగా... వాటిని రెండు గ్రూపులు చేశారు. గ్రూప్-ఏ లో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ జట్టు శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ జట్లతో కలిసి గ్రూప్-బి లో ఉంది.

**బంగ్లాదేశ్ జట్టు**

లిట్టన్ దాస్ (కెప్టెన్), నురుల్ హసన్ (వికెట్ కీపర్), తాంజిద్ హుస్సేన్, పర్వేజ్ ఇమాన్, తౌహీద్ హృదయ్, సైఫ్ హసన్, జకీర్ అలీ (వికెట్ కీపర్), షమీమ్ హుస్సేన్, రిషాద్ హుస్సేన్, నసూమ్ అహ్మద్, ముస్తాఫిజూర్ రెహ్మాన్, తాంజిమ్ సకిబ్, మెహదీ హసన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లామ్, సైఫుద్దీన్.

# సచిన్ మాట విని తప్పు చేశా.. ఇప్పటికీ బాధపడతా: ద్రవిడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో 'ది వాల్'గా పేరుగాంచిన రాహుల్ ద్రవిడ్, తన కెరీర్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తాను చేసిన ఒకే ఒక పెద్ద తప్పు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ సలహాను పాటించడమేనని, ఆ నిర్ణయం పట్ల ఇప్పటికీ విచారం ఉందని తెలిపాడు. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ద్రవిడ్ ఈ చేదు జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నాడు.





**అసలేం జరిగిందంటే..?**

2011లో భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌లో ద్రవిడ్ బ్యాటింగ్ చేస్తున్నాడు. ఒక బంతికి అంపైర్ సైమన్ టఫెల్ అతడిని క్యాచ్ ఔట్‌గా ప్రకటించారు. అయితే, బంతి తన బ్యాట్‌కు తగిలినట్లు తనకు అనిపించలేదని ద్రవిడ్ తెలిపాడు. "నేను బంతిని డ్రైవ్ చేసినప్పుడు 'టక్' అని ఒక శబ్దం వచ్చింది. కానీ నా బ్యాట్‌కు బంతి తగిలిన ఫీలింగ్ అస్సలు లేదు. కొన్నిసార్లు బ్యాట్స్‌మెన్‌కు ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది" అని ద్రవిడ్ వివరించాడు. అంపైర్ నిర్ణయంపై సందేహంతో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న సచిన్ వద్దకు వెళ్లి చర్చించాడు. "బంతి నా బ్యాట్‌కు తగలలేదని నేను సచిన్‌తో చెప్పాను. కానీ సచిన్, 'రాహుల్, చాలా పెద్ద శబ్దం వచ్చింది యార్. కచ్చితంగా నువ్వు దాన్ని బాదేశావ్' అని అన్నాడు. అతను అలా చెప్పడంతో బహుశా నాకే పొరపాటుగా అనిపించిందేమో అనుకుని రివ్యూ తీసుకోకుండా పెవిలియన్ వైపు నడిచాను" అని ద్రవిడ్ ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నాడు.

**రీప్లేలో తేలిన నిజం**

డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి రీప్లే చూశాక ద్రవిడ్‌కు అసలు విషయం తెలిసింది. బంతి బ్యాట్‌కు కొద్ది దూరంలో వెళ్లిందని, బ్యాట్ అతని షూలేస్‌కు తగలడం వల్ల ఆ శబ్దం వచ్చిందని స్పష్టమైంది. అప్పటికే ఐదుసార్లు 'ఐసీసీ అంపైర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలిచిన సైమన్ టఫెల్ లాంటి గొప్ప అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేయడం కూడా అప్పట్లో అంత తేలిక కాదని ద్రవిడ్ పేర్కొన్నాడు. కాగా, ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో జరిగిన ఆ సిరీస్‌ను భారత్ 4-0 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. అయితే, ఆ సిరీస్‌లో ద్రవిడ్ అద్భుతంగా రాణించాడు. నాలుగు టెస్టుల్లో మూడు సెంచరీలతో 461 పరుగులు చేసి భారత జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# వార్-2 ఎఫెక్ట్.. ఇక అవి ఆపేయాల్సిందే

రెబా మోనికా జాన్ యొక్క ఫ్యాషన్ అలలు సృష్టిస్తోంది





జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ 'వార్-2' అతడికి ఉత్తరాదిన మంచి ఫాలోయింగ్ తెచ్చి పెడుతుందని, మార్కెట్‌ను విస్తరిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అభిమానులు. కానీ ఆ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా బోల్తా కొట్టింది. ఎన్టీఆర్‌కు తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమా ప్రభావం చూపలేకపోయింది. హిందీలో హృతిక్ స్టార్ పవర్ వల్ల ఓ మోస్తరుగా ఆడింది. ఇంకా థియేటర్లలో ఉన్నప్పటికీ.. ఈ సినిమా ఫైనల్ రిజల్ట్ డిజాస్టర్ అనడంలో సందేహాలేమే లేవు. ఓ భారీ, క్రేజీ ప్రాజెక్టుతో బాలీవుడ్లోకి తారక్ ఇవ్వాలనుకోవడం మంచి ఆలోచనే. యశ్ రాజ్ ఫిలిమ్స్, అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్.. ఈ కాంబినేషన్ సూపరే. కానీ తారక్ ఎంచుకున్న జానర్, టైమింగ్ పెద్ద మైనస్ అయ్యాయి. యశ్ రాజ్ ఫిలిమ్స్ బేనర్ అంటే స్పై థ్రిల్లర్లకు కేరాఫ్ అడ్రస్. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్.. అంటూ ఒక కేటగిరీ పెట్టి మరీ వాళ్లు ఈ జానర్లో సినిమాలు తీస్తున్నారు. ఐతే ఏక్ థా టైగర్, వార్, పఠాన్ సినిమాల వరకు బండి బాగానే నడిచింది. ప్రేక్షకులు ఈ భారీ యాక్షన్ సినిమాలను బాగా ఆదరించారు. కానీ మొదట్లో కొత్తగా, ఎగ్జైటింగ్‌గా ఉన్నది ఏదైనా తర్వాత మొహం మొత్తడం మామూలే. కథలు మార్చకుండా ఇటు అటు తిప్పి భారీ యాక్షన్ జోడించి సినిమాలు తీస్తుండడంతో జనాలకు చిరాకు వచ్చేసింది. టైగర్-3 సినిమాను అలాగే తిరస్కరించారు. పాకిస్థాన్ నుంచి ఇండియాకు ముప్పు వాటిల్లడం.. హీరో రంగంలోకి దిగి శత్రు దేశం మిషన్‌ను భగ్నం చేయడం.. ఇలాంటి కథలు బాలీవుడ్లో లెక్కకు మిక్కిలి తెరకెక్కాయి. ఓవైపు యశ్ రాజ్ వాళ్లు, ఇంకోవైపు వేరే నిర్మాణ సంస్థలు ఇవే కథలు తీసి తీసి జనాలకు మొహం మొత్తేలా చేశారు. గత ఏడాది బడేమియా చోటేమియా, ఫైటర్ లాంటి సినిమాలు కూడా జనాల తిరస్కారానికి గురయ్యాయి. ఇలాంటి టైంలో 'వార్-2' సైతం అదే అరిగిపోయిన కథతో తెరకెక్కడం, రవ్వంతైనా కొత్తదనం లేకపోవడం, ఇలాంటి భారీ యాక్షన్ ఘట్టాలు చాలా సినిమాల్లో చూసి ఉండడంతో సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాకు వచ్చిన ఫలితం చూశాక.. ఇక యశ్ రాజ్ వాళ్లు స్పై యూనివర్స్‌ను మూసేయక తప్పేలా లేదు.

సుప్రీత వార్డ్‌రోబ్ మీకు కావాల్సినవన్నీ



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com